

అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం

రాలిన మామిడి మొక్కజొన్న పత్తికిఅపార నష్టం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అకాల వర్షాలతో పంటలకు, తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. శనివారం కురిసిన అకాల వర్షాలు, గాలి దుమారానికి మామిడి కాయలు నేలరాలాయి. కల్లాల్లో మిర్చి తడిసి ముద్దయ్యింది. మొక్కజొన్న నేలవాలింది. వరంగల్ జిల్లాలో 13 మండలాల్లో 43 వేల 423 మంది రైతులకు చెందిన 57 వేల 855 ఎకరాల్లో పంట దెబ్బతింది. మొక్కజొన్న, వరి, పత్తి, వేరుశనగ, మామిడి తదితర పంటలు అకాల వర్షాలకు దారుణంగా దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మొక్కజొన్న 48,101 ఎకరాలు, పత్తి 31, వరి 9,450, వేరుశనగ 16, జొన్న 8, మామిడి 249 ఎకరాల్లో దెబ్బతిన్నాయి. హన్మకొండ జిల్లాలో 3,617 మంది రైతులకు సంబంధించి 5,672 ఎకరాల్లో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. వరికి సంబంధించి 602 మంది రైతులు 946 ఎకరాల్లో పంటను నష్టపోయారు. 3,015 మంది రైతుల 4,626 ఎకరాల్లో మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. వరంగల్ జిల్లాలో మామిడి తోటలు 249 ఎకరాల్లో దెబ్బతిన్నాయి. 163 మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో శనివారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షాలతో పంటలకు, తోటలకు అపారనష్టం వాటిల్లింది. మొక్కజొన్న చేన్లు నేలవాలాయి. మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. వరి పొలాలు సైతం తీవ్రంగా దెబ్బతిన్నాయి. హన్మకొండ జిల్లా కంటే వరంగల్ జిల్లాలో అకాల వర్షాలు, వడగండ్లతో పంటలకు తీవ్ర నష్టం జరిగింది. వరంగల్ జిల్లాలో 13 మండలాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖాధికారులు వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను ప్రాథమికంగా అంచనా వేశారు. పూర్తిస్థాయి నష్టాలపై అధ్యయనం చేసి నివేదికను రూపొందించాల్సి వుంది. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాల్లో పంట నష్టాలను స్వయంగా పరిశీలించి రైతులను ఓదార్చారు. నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, వర్ధన్నపేటలో ఎమ్మెల్యే అరూరి రమేష్, పరకాల నియోజకవర్గంలో పరకాల ఎమ్మెల్యే చల్లా



ధర్మారెడ్డిలు పంట నష్టాలను స్వయంగా సందర్శించి రైతులకు ధైర్యం చెప్పారు. ఆదుకుంటామని రైతులకు భరోసానిచ్చారు. మామిడి తోటలకు అపార నష్టం వాటిల్లడంతో రైతులు తీవ్ర ఆందోళనలో వున్నారు. గతంలో వడగండ్ల వర్షాలతో నష్టం వాటిల్లిన రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈసారి భారీ నష్టం జరిగినందునా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఐనవోలు మండలంలో రైతుసంఘం ప్రతినిధులు దెబ్బతిన్న పంటలను సందర్శించి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మామిడి తోటలకు అపార నష్టం

వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట మండలంలో 225 ఎకరాల్లో, రాయపర్తి మండలంలో 24 ఎకరాల్లో మామిడి కాయలు నేలరాలాయి. వర్ధన్నపేట మండలంలో 151 మంది మామిడి రైతులు నష్టపోయారు. రాయపర్తి మండలంలో 12 మంది రైతులకు నష్టం వాటిల్లింది.

పత్తి పంట నష్టం

వరంగల్ జిల్లాలో అకాల వర్షాలతో వరంగల్, నర్సంపేట, ఖిలా వరంగల్ మండలాలల్లో 23 మంది రైతులకు చెందిన 31 ఎకరాల్లో పత్తి చేన్లు దెబ్బతిన్నాయి. వరంగల్‌లో 3 ఎకరాలు, నర్సంపేటలో 8 ఎకరాలు, ఖిలా వరంగల్‌లో 20 ఎకరాలలో పంటకు నష్టం వాటిల్లింది.

మొక్కజొన్న వివరాలు

మండలం	విస్తీర్ణం	దెబ్బతిన్నవిస్తీర్ణం(ఎకరాల్లో)	రైతుల సంఖ్య
పర్వతగిరి	6,435.08	2,698	879
వర్ధన్నపేట	2,328.25	725	434
రాయపర్తి	965.17	286	126
దుగ్గొండి	11,957.29	7,600	5,240
నెక్కొండ	11,719.11	4,424	4,400
ఖానాపూర్	2,576.37	2,400	1,400
నర్సంపేట	4,966.04	2,907	2,115
చెన్నారావుపేట	10,723.36	5,361	5,250
నల్లబెల్లి	7,184.18	0	0
వరంగల్	1,039.14	950	592
ఖిలా వరంగల్	2,670.09	2,100	1,640
సంగెం	11,938.22	8,250	5,180
గీసుగొండ	13,910.04	10,400	9,800
మొత్తం	**88,412.34**	**48,101**	**37,056**







వరి పొలాలు

మండలం	పంట నష్టం (ఎకరాలలో)	బాధిత రైతులు
ఖానాపూర్	6,000	2,600
నర్సంపేట	450	650
దుగ్గొండి	680	430
వరంగల్	280	260
ఖిలా వరంగల్	1,840	1,980
గీసుగొండ	200	250
మొత్తం	**9,450**	**6,170**

వరంగల్ జిల్లాలో ఉద్యాన పంటలకు జరిగిన నష్టం

పంటలు	మండలం	గ్రామాలు	రైతులు	విస్తీర్ణం (ఎకరాలలో)
మామిడి	4	20	249	530
అరటి	2	6	106	152.50
బొప్పాయి	1	1	1	2
డ్రాగన్ ఫ్రూట్	1	1	2	3
పుచ్చతోట	2	3	21	40
కాయగూరలు	4	46	2,066	1,857
మిర్చి	5	9	223	250
మొత్తం		**86**	**2,668**	**2,835**



హన్మకొండ జిల్లాలో ఉద్యాన పంటల నష్టాల వివరాలు

పంటలు	మండలం	రైతులు	విస్తీర్ణం(హెక్టార్లు)
మామిడి	4	366	372
కాయగూరలు	4	107	45
పుచ్చతోటలు	1	10	4
గెర్కిన్	1	7	5
మొత్తం		**490**	**426**

హన్మకొండ జిల్లా


మండలం	వరి		మొక్కజొన్న	
	రైతులు	విస్తీర్ణం	రైతులు	విస్తీర్ణం
భీమదేవరపల్లి	8	20	0	0
ధర్మసాగర్	52	68	156	218
ఎల్కతుర్తి	105	188	301	499
హన్మకొండ	0	0	0	0
హసన్‌పర్తి	140	260	398	975
ఐనవోలు	0	0	1760	2250
కమలాపూర్	0	0	187	254
కాజీపేట	120	150	75	130
వేలేర్	157	210	48	90
ఆత్మకూరు	0	0	0	0
దామెర	20	50	90	210
నడికూడ	0	0	0	0
పరకాల	0	0	0	0
శాయంపేట	0	0	0	0
మొత్తం	**602**	**946**	**3,015**	**4,626**







నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
సోమవారం 20 మార్చి 2023

మల్లికార్జున స్వామి జాతరకు సందర్శకుల తాకిడి

నవతెలంగాణ - ఐనవోలు

శ్రీ మల్లికార్జునస్వామి జాతర చివరి ఆదివారం సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. మల్లన్న కళ్యాణం,ఒగ్గుపూజారులచే పెద్దపట్నం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు, దేవాలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ,వేద పండితులు గట్టు పురుషోత్తమ శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, దేవాలయ మాజీ చైర్మన్లు వడిచర్ల శ్రీనివాస్,మునిగాల సంపత్ కుమార్ దేవాలయ అర్చక సిబ్బంది, ఎస్సై వెంకన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలను చైతన్యం చేసేందుకే

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శనరావు

నవతెలంగాణ-వెంకటాపురం

ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు బీజేపీ, ఆరెఎస్సెఎస్ ప్రయత్నిస్తున్నాయని, ఈవిషయంలో ప్రజలను చైతన్యం చేసేందుకు జనచైతన్య యాత్ర చేపట్టామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. ఈ నెల 17న హన్మకొండలో ప్రారంభ మైన సీపీఐ(ఎం) చైతన్య యాత్ర ఆదివారం మధ్యాహ్నం వెంకటా పురం చేరుకుంది. వెంకటాపురం మండలం ప్రారంభం నుంచి అబేద్కర్ సెంటర్ వరకు సుమారు 500పైగా ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పోతినేని సుదర్శన్ రావు మాట్లాడారు. అనంతరం సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... దేశాన్ని కాపాడుకోవడం కోసమే ఈ యాత్ర చేపట్టామని అన్నారు. ప్రజాసమస్యల కంటే మత చిచ్చు రేపడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని విమర్శించారు. 'భాగ్యలక్ష్మి దేవాలయం పేరుతో విద్వేషాలు పెంచడం, సచివాలయం గుమ్మటాలు నిజాంకాలం నాటి కట్టడా లుగా ఉన్నాయనీ, మసీ దులు తవ్వితే శవాలు వస్తే వారికి, శివలిం గాలు వస్తే మాకు' అంటూ బీజేపీ నాయకులు రెచ్చగొడుతున్నారని అన్నారు. బీజేపీ విధానాలను ఎండగట్టాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ, మరోవైపు లౌకికత్వం, ప్రజాస్వామ్యం, ఫెడరలిజంపై కేంద్రం దాడి చేస్తున్నదని విమ ర్శించారు. బీజేపీ మూలసిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామ న్నారు. అది తెలుసుకుంటే ఎస్సీ,ఎస్టీ,బీసీలు బీజేపీ దరికి చేరబో రని అన్నా రు. హిందూత్వ రాష్ట్రం బీజేపీ, ఆర్ఎస్ఎస్ లక్ష్యమనీ, చాతుర్వర్ణ వ్యవస్థను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. సమసమాజం రావాలనీ, దోపిడీ పోవాలనీ, కులరహిత సమాజం ఉండాలనీ కమ్యూనిస్టులు కోరుకుంటారని చెప్పారు. చాతుర్వర్ణ వ్యవస్థ ఉండాలనీ, మనుస్మృతి ప్రకారం కుల ధర్మాలు పాటించాలనీ, కులవత్తులుండాలనీ బీజేపీ, ఆర్ఎస్ఎస్ కోరుకుంటాయని వివరించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఈ దేశానికి పనికిరాదంటూ, మనుధర్మం అమలు చేయాలని భావిస్తున్నదని అన్నారు. ఎన్నికల సభల్లో వాటిని వివరించరు, కానీ, అంతర్గత సమావేశాల్లో కార్యకర్తలకు అదే చెప్తారని చెప్పారు. ఈ వాస్తవాలు తెలిస్తే ప్రజలు వారి వెనుక ఉండబోరని వివరించారు. బీజేపీ అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రచారం చేస్తామన్నారు. పది లక్షల కరపత్రాలు పంచుతామనీ, రెండు లక్షల పోస్టర్లు, బీజేపీ ప్రమాదంపై బుక్‌లెట్ల ద్వారా ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. ఈ యాత్రలో ప్రత్యేక ఆకర్షణగా మోటార్ సైకిళ్లుంటాయని వివరించారు. నాయకుల బృందం బస్సులో ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రభంజనంలా ఈ యాత్ర చేపడతామని అన్నారు. వామ పక్షాలు, ఇతర లౌకికశక్తులు, సామాజిక సంఘాలు, మేధావులు మద్దతునివ్వాలని విజ్ఞప్తి చేశారు.

పోలవరం ముంపు పై పోరాడితే జైలుకు పంపారు

సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు

పోలవరం ప్రాజెక్టు పూర్తయితే భద్రాచలం నియోజక వర్గం ముంపునకు గురవుతుందని 17 సంవత్సరాల క్రితమే పోరాటం చేస్తే జైళ్లకు పంపారని అకేసు ఈ మధ్యలో కొట్టేవేశరని గుర్తు చేశారు.మొన్న వచ్చిన గోదావరి వరదల కారణంగా భద్రాచలం నుండి వాజేడు వరకు అనేక గిరిజన గ్రామాలు ముంపుకు గురై తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఇపుడు తెలంగాణ ప్రభుత్వం భద్రాచలం ముంపు పై దష్ట సారించింది. పోలవరం ఎత్తుపై కేంద్రం తో చేర్చిస్తుందని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యల పై పట్టింపు లేకుండా వ్యవహ రిస్తున్నారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బీ రెడ్డి సాంబశివ, లక్మయ్య, రత్నం రాజేందర్,కమిటీ సభ్యులు దావుద్,గ్యానం వాసు, గపుర్,చిట్టిబాబు,అగి రెడ్డి,మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, నాయకులు వంకా రాములు, ఆదినారాయణ,చారి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కలిసి పోరాడుదాం

: టి మల్లిఖార్జునరావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు

ప్రజా వ్యతిరేక విధానాలతో సామాన్యుల నడ్డి విరుస్తున్న బీజేపీని గద్దె దించేందుకు పార్టీలు అన్ని కలిసి పోరాడాలని సీపీఐ(ఎం)చేపట్టిన ప్రజాచైతన్య యాత్రకు సీపీఐ పార్టీ మద్దతు ప్రకటించింది. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ, ప్రజల ఆస్తులని కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేయాలని చూస్తున్న బీజేపీకి రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారు.

భూమి కోసం పేదవాడి విముక్తికోసం పోరాడిన వ్యక్తి



భూమికోసం, భుక్తి కోసం, పేదవాడి విముక్తి కోసం పోరాడిన వ్యక్తి మల్లు స్వరాజ్యం అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. ఆదివారం స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె చేసిన పలు పోరాటాలు గుర్తు చేసుకున్నారు.

సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రతో జన చైతన్యం

ఏటూరు నాగారం ఐటీడీఏ : ఈనెల 17న వరంగల్ నుండి బయలుదేరిన సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర ములుగు భూపాలపలి, పస్రా, తాడ్వాయి మీదుగా ఏటూరు నాగారం చేరుకుంది. పురవీధుల్లో 250 సైకిల్ మోటార్స్‌తో, బస్సుతో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతంలో ప్రజల ఉద్దేశించి పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ.దావూద్ మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో మోడీ అమిత్‌షాల నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెట్టారన్నారు. నిత్యావసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్ డీజిల్‌తో సహా అన్ని సరుకుల ధరలు రెండింతలు పెంచిందన్నారు. ఉపాధి హామీ బడ్జెట్లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని, రోజు కూలి ఆరు వందలు ఉండాలని ప్రజలు కోరుతున్నారన్నారు. అందుకు విరుద్ధంగా ఉపాధి హామీని ఎత్తివేయాలని చూస్తుందన్నారు. అత్యంత ప్రమాదకర నూతన చట్టాలు తెస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నద న్నారు. దేశం నేడు మతోన్మాదుల కూరల్లో చిక్కి విలవిలాడు తుందన్నారు. ప్రజాస్వామ్య హక్కులకు కూడా హరించేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుంటున్నదన్నారు. ప్రజాస్వామ్య హక్కుల్ని కాపాడుకునేందుకు ప్రజలందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్మడం ద్వారా రిజర్వేషన్లు ఎస్టి, ఎస్సి బీసీలు కోల్పోతున్నారన్నారు. బీసీ జనగణన చేయమంటే కుంటి సాకులతో తప్పించుకుంటున్నదన్నారు. ఇలా అన్ని రంగాల్లో వివక్ష చూపుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. మండల కమిటీ సభ్యులు వసంత నాగయ్య. అల్లా. అంతటి సంజీవ. నాయిని కష్ణ. దేవయ్య. యాకూబ్. ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.











వాజేడులో జన చైతన్య యాత్ర విజయవంతం

నవతెలంగాణ-వాజేడు/గోవిందరావుపేట

గోవిందరావుపేట మండలం పస్రా గ్రామం నుండి బయలుదేరిన సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర తాడ్వాయి ,చిన్న బోయినపల్లి, ఎటునాగారంల మీదుగా వాజేడు మండలానికి ఆదివారం చేరుకుంది. ఈ సందర్భంగా అడుగడుగునా బస్సు చైతన్య యాత్రకు, మోటార్ సైకిల్ ర్యాలీకి ప్రజలు నీరాజనాలు పలికారు. ఆగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు హాజరై తన ప్రసంగంతో ప్రజలను చైతన్యం చేశారు. యాత్రలకు అడుగడుగున స్వాగతం పలికి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కష్టారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, సిపిఎం పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి మచ్చ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి బందు సాయిలు, సిపిఐ ఏం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దెబ్బ గట్ల లక్ష్మయ్య రత్నం రాజేందర్., టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెరుమాళ రామకష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





మహిళలకు భద్రత లేకుండా పోయింది

: పేదం రమాదేవి వాజేడు



కేంద్రంలో రాష్ట్రంలో మహిళలకు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉద్యోగ రీత్యా భద్రత కరువైంది. మహిళలకు భద్రత కల్పించ డంలోనూ మహిళ హక్కులను చట్టాలను పకడ్బందీగా అమలు పరచడంలోనూ ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి. నేటికీ మహిళ లపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. పార్లమెంటు సాక్షిగా కొత్త చట్టాలను రూపొందించి మహిళలకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. మహిళలపై దారుణాలకు ఒడిగట్టే వారిని కఠినంగా శిక్షించాలి. చట్టాల అమలులో జాప్యం లేకుండా వెంటనే అమలుపరిచినట్లయితే ముం దు ముందు మహిళలపై అఘైత్యాలు తగ్గుతాయి. ప్రపంచంలోనే అత్యధికంగా మహిళలపై దాడులు జరిగే దేశంగా ఉన్న గుర్తింపును తుడిచిపెట్టుకునేలా పాలక ప్రభుత్వాలు పనిచేయాలి.

యువ మహిళలను ప్రోత్సహించడంలో వైఫల్యం

: బచ్చల సౌమ్య వాజేడు



యువ మహిళలకు ఇవ్వవలసిన ప్రోత్సాహం ప్రభుత్వాలు కల్పించడం లేదు. సామాజికంగా టెక్నికల్‌గా విద్యార్హత పొందిన మహిళలు సైతం నేడు గృహిణులుగా వంట ఇంటికి పరిమితమ అవుతున్నారు. మహిళలను గుర్తించి వారికి తగు బ్యాంకు లోను సౌకర్యం కల్పించి కుటీర పరిశ్రమల పరంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. యువ మహిళలను ఆదుకోవడంలో వైఫల్యం చెందారు. నైపుణ్యం ఉన్న మహిళలను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి రుణ సౌకర్యం కల్పిస్తే గ్రామీణ ప్రాంతాల్లో సైతం మహిళలు ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుంది.

బీఆర్ఎస్ వైఫల్యాలను కూడా ఎండగట్టాలి

: తల్లాడి ఆదినారాయణ, వాజేడు సర్పంచ్



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు విశదీకరిస్తున్న సీపీఐ(ఎం) జన చైతన్య బస్సు యాత్రను స్వాగతిస్తున్నానని వాజే డు గ్రామ సర్పంచ్ తల్లాడి ఆదినారాయణ అన్నారు. యాత్రను ఆయన మనస్ఫూర్తిగా స్వాగతించి మాట్లాడారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బీఆర్ఎస్ రెండు ఒకతాను ముక్కలే అని అన్నారు. బీఆర్ఎస్‌పై కూడా పోరాటం కొనసాగుతుందన్న వ్యాఖ్యలను సమర్థిస్తున్నారని అన్నారు. దేశ వ్యాప్తంగా వామపక్షాలతో కలిసి తమ ఉద్యమాలు చేపడుతున్నామని వీటిని పరిగణలకు తీసుకోవాలని అన్నారు.

యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం

: గుగ్గిళ్ళ దేవయ్య, జగన్నాథపురం



ప్రధానంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత ప్రతిభను గుర్తించి ప్రాధాన్యత ఇవ్వడంలో వైఫల్యం చెందాయి. ఎంతో ప్రతిభావంతమైన యువకులు ఉన్నప్పటికిని ప్రభుత్వాలు గుర్తించకుండా ఉపాధి కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయి. యువతను ఇతర రంగాల వైపు దృష్టి మళ్లిస్తున్నారు. ప్రభుత్వాల అనాలోచితం నిర్ణయం వల్ల స్వల్ప కాల వ్యవధిలో ధనార్జన లక్ష్యంగా క్రైమ్ సంఘటనలకు పాల్పడుతున్న వారు లేకపోలేదు. వీటికి పూర్తి బాధ్యత ప్రభుత్వాలే వహించాలి. యువత ప్రతిభను గుర్తించి వారికి రుణ సౌకర్యం కల్పించి, పరిశ్రమల పరంగా ప్రోత్సహించి ఉపాధి కల్పించాలి

వామపక్షాలతో కలిసి పనిచేస్తాం

: పి రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు



కేంద్ర బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో సీపీఐ(ఎం) చేపట్టిన యాత్రను సమర్ధిస్తున్నాం. స్వచ్ఛంద సంస్థలైన ఈడీ, సీబీఐని జేబు సంస్థలుగా వాడుకుంటూ కళంకం సృష్టిస్తున్నారని అన్నారు. బీజేపీలో చేరని వారిపై సోదాలు అరెస్టుల పేరుతో ఇబ్బందులు పెడుతున్నారు. వీటిని ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే బీజేపికి తగిన గుణపాఠం చెబుతారు. ప్రజల ముందు సీపీఐ(ఎం) నిర్ణయాలను స్వాగతిస్తున్నాం.



భరోసా ఇచ్చిన చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్

నవ తెలంగాణ ఎన్జీవోస్ కాలనీ



వడ్డెపల్లి ముదిరాజ్ వీధికి చెందిన బలుసుకూరి కొమురయ్య పెంకుటిల్లు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధం అయింది. సమాచారం అందుకున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆదివారం హుటా హుటిగా అక్కడికి అధికార బృందంతో చేరుకొని వారికి భరోసా కల్పించారు. వీలైనంత త్వరగా ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయాన్ని అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇమ్మడి లోహిత రాజు, మాజీ కార్పొరేటర్ కేశబోయిన అరుణశ్రవణ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు మట్టపల్లి రమేష్, సమ్మయ్య, డివిజన్ అధ్యక్షులు రామరాజు, ఆటో యూనియన్ నాయకులు బలుసుకూరి రవీందర్ మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు, సుబేదారి పోలీస్ సిఐ సుకుర్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-ధర్మసాగర్



టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్న పత్రాల లీకులకు నైతిక బాధ్యత వహించి వెంటనే కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన దిష్టి బొమ్మను ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం దహనం చేసారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గుబ్బిపు ప్రసాద్ మాట్లాడుతూ ప్రశ్న పత్రాల లీకుల వల్ల అర్హులైన నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని అన్నారు. వారు కొన్ని సంవత్సరాల నుండి కోచింగ్ సెంటర్లకు ఫీజ్ లు కట్టి పరీక్షలకు సిద్ధం కావడం జరిగిందన్నారు. ప్రశ్నాపత్రాలు లీకులు కావడంతో వారు ఆందోళనలకు గురయ్యార న్నారు. ఈ కుట్రలో బీఆర్ఎస్ నాయకుల పాత్ర, బీజేపీ నాయకుల పాత్ర ఉందని అన్నారు. సిబిఐ ద్వారా న్యాయ విచారణ జరిపించాలని, లేదంటే సిట్టింగ్ జెడ్జి తో విచారణ జరపాలని డిమాండ్ చేసారు. మొదట టీఎస్పీఎస్సీ ఛైర్మెన్ జనార్దన్ రెడ్డిని విధుల నుండి తప్పించి బాధ్యులైన వారిపై విచారణ జరుపాలని కోరారు. ఎంపీటీసీ జాలిగాపు వనమాల-సారయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, గ్రామశాఖ అధ్యక్షులు జాలిగాపు దుర్గయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ఠాకూర్ ఉమా, జిల్లా నాయకురాళ్లు అంకం రాజకుమారి, జాలిగాపు లక్ష్మి, కొమురమ్మ, గ్రామశాఖ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆగిఉన్న లారీని ఢీ కొట్టిన డీసీఎం వ్యాన్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం అయ్యప్ప టెంపుల్ సమీపంలోఆదివారం సాయంత్రం ఆగి ఉన్న లారీనేఆదివారం సాయంత్రం ఆగి ఉన్న లారీని డీసీఎం వ్యాన్ ఢీకొట్టిన ఘటన ఆదివారం జరిగింది. కఆగా లారీ లారీ డ్రైవర్ లవ్ ప్రీతిసింగ్ కు గాయాలు అయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కాటారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బందం రమేష్‌పై కేసు నమోదు చేస దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

పేద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు రూ.37వెల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును మండలంలోని ఇప్పలపల్లి(కేసారంపల్లి) గ్రామానికి చెందిన మల్లయ్యకు ఆదివారం బీఆర్ఎస్ మండల నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి,ఇప్పలపల్లి సర్పంచ్ అక్కల రాజేశ్వరి, -కత్తర శాల, కొండంపేట సర్పంచ్ అడ్డురి కుమారస్వామి, వివిధ గ్రామాల అధ్యక్షులు అబ్బినవెని అశోక్, యాదండ్ల గట్టయ్య, నాయకులు కొడపర్తి రమేష్, కొడిశల మల్లేష్, దాసరి శ్రీను, వేముల దేవేందర్, చల్ల లచ్చయ్యా, అచ్చినవేని హర్ష తదితరులు పాల్గొన్నారు



అకాల వర్షం-అపార నష్టం

నవతెలంగాణ-గోవిందరావుపేట

గత రెండు రోజులుగా కురుస్తున్న వడగళ్ల వానతో మండలం అతలాకుతలం అయింది. శనివారం రాత్రి తెల్లవారుజాము వరకు కురిసిన వడగళ్ల వాన వల్ల రైతులు ఎంతగానో నష్టపోయారు. అరకొరగా కాసిన మామిడి తోటలు గాలి వానలకు కాయలను విదిల్చాయి. రాలిన కాయలను కుప్పపోస్తూ రైతులు ఉసుర్ మంటూ ఉన్నారు. అసలే మామిడి పంట సరిగా లేని సమయంలో కోద్దిగొప్పు పడిన మామిడి కాయలు నేల రాలడంతో దిక్కు తోచని పరిస్థితుల్లో తోటల రైతులకు ప్రభుత్వం ఊరట కల్పించాలని కోరుతున్నారు. వడగళ్ల వాన పడడంతో గింజలు రాలిపోవడంతో వరి పంట సాగు చేసిన రైతులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి సర్వే నిర్వహించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు మేలు చేయాలని, ప్రజాప్రతినిధులు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.



తీర్మార్ మల్లన్న పై ఫిర్యాదు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో భారత్ జాగృతి జిల్లా సీనియర్ నాయకులు వెన్నంపల్లి మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం సోషల్ మీడియా వేదికగా క్యూ న్యూస్ ఛానెల్‌లో భారత జాగృతి గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై తీర్మార్ మల్లన్న అనుచిత వాఖ్యలు చేస్తూ దూషించినందుకు అతనిపై చర్యలు తీసుకోవాలని మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఎస్ఐ రాజ్‌కుమార్‌కు ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి అభిమాని మెరుగు లక్ష్మణ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



భద్రాచలంలో గోటి తలంబ్రాలు అందచేత

నవతెలంగాణ-గణపురం

గోటి తలంబ్రాలు భద్రాచలం లో శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం అందజేసినట్లు కమిటీ నిర్వాహకులు ఆకుల సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపని రాజయ్య, సింగం రాజవీరు, కురిమిళ్ల తిరుపతి పనికల శివకష్ణ ఆధ్వర్యంలో గోటి తలంబ్రాలను సేకరించి భద్రాద్రి రామయ్య గుడికి తీసుకువెళ్లి అందించినట్లు తెలిపారు.

దుర్గం రమణయ్యకు జెడ్పీ జగదీష్ పరామర్శ

నవతెలంగాణ - ములుగు



ఏటూరునాగారం అత్మ చైర్మన్ దుర్గం రమణయ్యను ఆదివారం జిల్లా పరిషత్ చైర్మన్ జగదీశ్వర్ పరామర్శించారు. డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా వ్యవసాయ పనుల నిమిత్తం తాడ్వాయి లోని ఇంటి నుండి మోటారు సైకిల్‌పై వెళ్తుండగా అకస్మాత్తుగా వచ్చిన కోతిని తప్పించ బోయి కిందపడి రమణయ్య గాయాలపాలయ్యాడు. అతన్ని అరెపల్లి ఎస్ఎస్ఆర్ హాస్పిటల్‌లో చేర్పించగా అక్కడికి వెళ్లి రమణయ్య అరోగ్య పరిస్తితి గురించి జెడ్పీ చైర్మెన్ తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రాజా హుస్సేన్, సీనియర్ నాయకులు అజార్,నేరేళ్ళ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ ఉద్యోగుల సంఘం ఆర్ధికసాయం

నవతెలంగాణ-మంగపేట



విధి నిర్వాహణలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండలంలోని బుచ్చంపెట పంచాయతీ కార్యదర్శి బండ్ల గురుమూర్తి కుటుంబానికి ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ, సాంస్కతిక సంఘం నాయకులు 14 వేల రూపాయల ఆర్ధిక సహాయాన్ని ఆయన భార్యకు అందజేశారు. ఆదివారం గురుమూర్తి దశదినకర్మకు హాజరైన సంఘం నాయకులు గురుమూర్తి కుటుంబాన్ని పరామర్శించి మీ కుటుంబానికి అండగా ఆదివాసీ ఉద్యోగుల సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మంకిడి బుచ్చయ్య, గొప్ప సమ్మరావు, చింత కష్ణమూర్తి, మద్దెల అంజయ్య, మద్దెల నాగేశ్వర రావు, టి.వెంకటేశ్వర్లు, బండ్ల రాంబాబు, నాలి రాంబాబు, వాసం సారంగపాణిలు పాల్గొన్నారు.

జిల్లాలో భారీగా వడగళ్ల వర్షాలు.. అన్నదాత విలవిల

వందలాది ఎకరాలో పంట నష్టం

నవతెలంగాణ-ములుగు



అకాల వడగండ్ల వైశాలతో ములుగు జిల్లాలో వందలాది ఎకరాల మిర్చి, మొక్కజొన్నతోపాటు అపరాల పంటలు నష్టపోయి రైతులు లబోదిబో మంటూ కంటతడి పెట్టారు. శనివారం రాత్రి ములుగు జిల్లాలో భారీ వర్షాలు కురిసాయి. దీంతో ములుగు, వెంకటాపూర్, గోవింద రావుపేట్, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వెంకటాపురం, వాజేడు మండలాల్లో భారీ వర్షాలకు చేతికి వచ్చిన పంట వరదల్లో మునిగిపోవడంతో రైతులు కంటి ముందు నష్టపోవడంతో లబోదిబో మంటున్నారు. లక్షల వ్యయంతో సొంత భూములు, కౌలు భూములు పంటలు వేసిన రైతులు చేతికొచ్చే సమయంలో అకాల వర్షంతో పంట నష్టపోవడం దిగమింగలేక పోతున్నారు. లక్షల రూపాయలు ఎవరు షాపుల్లో ఖాతాలు పెట్టి, ఇతరుల వద్ద అప్పులు చేసి పంట నమ్ముకుని అప్పులు తీసుకుందాం అనే సమయంలో వర్షాలతో పంట నష్టపోవడంతో ఏమి చేయాలో తెలియని దశలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ములుగు జిల్లాలో వర్షపాత నమోదు ఇలా ఉన్నాయి. జిల్లాలోని వెంకటాపూర్ మండలంలో 61.06 మిల్లీమీటర్ నమోదు, ములుగు 54.02, గోవిందరావుపేట్ 69 04,తాడ్వాయి 82.00, ఏటూర్ నాగారం 50.02, వాజేడు 13.08, వెంకటాపురం 102.02, మంగపేట్ 70.00, కన్నాయిగూడెం 28.04, జిల్లాలో మొత్తం 531.08 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

వెయ్యి స్తంభాల గుడిపై కేంద్రం నిర్లక్ష్యం

పట్టించుకోని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం

నవతెలంగాణ -హన్మకొండ



కేంద్ర ప్రభుత్వం కాకతీయ చారిత్రక సంపదక అయిన వేయి స్తంభాల గుడిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భస్కర్ ఆరోపించారు. ఆదివారం బీఆర్ఎస్ ప్రాతినిధులతో కలిసి వేయి స్తంభాల దేవాలయాన్ని సందర్శించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి చెందిన కిషన్‌రెడ్డి కేంద్ర పర్యాటక మంత్రిగా ఉన్న వరంగల్‌లోని వెయ్యి స్తంభాల గుడి పునర్నిర్మాణం ముందుకు సాగడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చిన్నచూపుతో 17 ఏండ్లుగా వెయ్యి స్తంభాల గుడి పునరుద్ధరణ పనులు ముందుకు సాగడం లేదన్నారు. గుడి పర్యవేక్షణ కేంద్ర పురావస్తుశాఖ పరిధిలోనే ఉంటుందని అన్నారు. ఈ నిర్మాణంతోపాటు సమీప ప్రాంతం లోనూ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పనులు చేసేందుకు అనుమతి ఉండదని అన్నారు. ఆలయం, మండం పునరుద్ధరణ కోసం 2006లో రూ.3.50 కోట్లను కేంద్రం మంజూరు చేసిందని 2009లోపు పనులు పూర్తి చేయాల్సి ఉండగా 2010 ఫిబ్రవరి 3న పనులు మొదలయ్యాయని అన్నారు. వీటిని ఎంపిక చేసిన స్తపతికి అప్పగించిందని అన్నారు. దీంతో కళ్యాణ మండపంలోని రాతి నిర్మాణాలను ఒక్కొక్కటిగా తొలగించారని అప్పటికే 132 పిల్లర్లను, 160 బీములు విరిగిపోయి ఉండడంతో వీటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాల్సిన అవసరం వచ్చిందన్నారు. పనులు ఆలస్యం కావడంతో 2012లో పనుల అంచనా విలువ రూ.7.50 కోట్లకు పెరిగిందని అన్నారు. నిధులు రాక పనులు మధ్యలోనే నిలిపేశారన్నారు. 2018లో నిధులు విడుదల చేయగా గతంలో చేసిన పనులకు చెల్లించారన్నారు. ఇంకా పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు మరో రూ.6 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసినా కేంద్రం స్పందించడంలేదని అన్నారు. దీంతో పునర్నిర్మాణ పనులు ముందుకు సాగలేదన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఆలయం ఆవరణ బయట మౌలిక వసతులు కల్పించిందన్నారు. రూ.20 కోట్లతో వెయ్యి స్తంభాల గుడి ప్రధాన ద్వారం పూర్తి చేసిందని అన్నారు. ఆలయం ప్రధాన ద్వారం ముందు కోటి రూపాయతో బ్యూటిఫికేషన్, పార్కింగ్ ఏర్పాట్లు చేసిందని అన్నారు. మంత్రి కిషన్‌రెడ్డి రాజకీయాలకు తప్ప అభివృద్ధికి పనికిరాడని అర్థమైందన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్, ఆలయ ప్రధాన పూజారి గంగు ఉపేంద్ర శర్మ, బి ఆర్ ఎస్ నాయకులు పులి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



పత్తిపల్లి, దేవగిరి పట్నంలో రెడ్కో చైర్మన్ పర్యటన

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలంలోని పతిపల్లి, దేవగిరి పట్నంలో గ్రామాలలో టీఎస్ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి ఆదివారం పర్యటించారు. గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివద్ధి సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమర్చిన సోలార్ ఫ్యాన్లను తనిఖీ చేసి పరిశీలించారు. పంచాయతి సెక్రటరీ తో మాట్లాడి కావాల్సిన పరికరాలు తెలియజేయాల్సిందిగా ఆదేశించారు. సోలార్ పరికరాలు ఉపయోగించడం వలన విద్యుత్ ఆదా చేయగలమని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న ఆదివాసీ నాయకపోడ్ శ్రీ లక్ష్మి దేవర ఆలయానికి వెళ్లి దర్శించుకున్నారు. అనంతరం ములుగు పట్టణంలోని బండి ప్రవీణ్-రజని నూతన గృహ ప్రవేశానికి హాజరయ్యారు. దేవగిరిపట్నం గ్రామంలో ఇటీవల మృతి చెందిన సానికొమ్ము వెంకటప్ప రెడ్డి దశదినకర్మకు సతీష్ రెడ్డి హాజరై వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనవెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీటీసీ మహేష్, నవీన్ బాల్గురి నాయకులు ఆది రెడ్డి, ములుగు మాజీ ఎంపీపీ భూక్య మురళి, సానికొమ్ము దిలీప్ రెడ్డి భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



సోలార్ లైట్లు పంపిణీ

నవతెలంగాణ-తాడ్వాయి/గోవిందరావుపేట /ములుగు

ములుగు జిల్లా తాడ్వాయి, గోవిందరావుపేట ఏజెన్సీ మండలాల్లో నీ మొండాలతోగు, జలగలంచ, ప్రాజెక్టు నగర్ గొత్తికోయగూడెంలో ఆదివారం రాష్ట్ర రెడ్ కో చైర్మన్ సతీష్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, ములుగు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో 40 కుటుంబాల వారికి 500 సోలార్ లైట్లు పంపిణీ చేశారు. గొత్తి కోయల మంచి చెడులు, వారి భౌగోళిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గుత్తి కోయ పిల్లలకు బిస్కెట్ పాకెట్లను పంపించేశారు. గూడాలను కాలినడక ద్వారా తిరిగి, వారి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొత్తి కాయగూడాలలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నందున వారి కుటుంబాలకు సోలార్ ఎల్ఈడి లైట్లు పంపిణీ చేశామని తెలిపారు. వారకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఆలోచిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో వారి పిల్లల చదువులు, తాగునీరు కరెంటు రవాణా తదితర మౌలిక సదుపాయాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పస్రా పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్‌లో విద్యుత్‌తో నడుస్తున్న ఫ్యాన్లకు బదులు సోలార్‌తో నడిచే ఫ్యాన్లను అమరుస్తామని తెలిపారు. ఇంతకు ముందు సంస్థ తరుపున స్టేషన్ ఆవరణలో అమర్చిన ఫ్యాన్లను పరిశీలించారు. జిల్లా పరిధి పోలీస్ స్టేషన్లలో సోలార్ పరికరాలు అమరుస్తామని, జాబితాను సిద్ధం చేసి పంపాలని జిల్లా ఎస్పీ గౌస్ అలంకు సూచించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బడే నాగ జ్యోతి, ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, సానికొమ్ము దిలీప్ రెడ్డి, గోవిందరావుపేట ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, పస్రా సీఐ శంకర్, స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు,అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి ఎంసీపీఐ(యు)

నవతెలంగాణ - శాయంపేట

ఇల్లు లేని అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని ఎంసిపిఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యులు పరికరాల భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నేరేడుపల్లి గ్రామ వాసులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా భూమయ్య మాట్లాడుతూ మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని వారిని పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేసి గుర్తించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఇండ్ల మంజూరిలో నిరుపేదలను గుర్తించి అందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి 10 లక్షలు ఇవ్వాలని ఎమ్మెల్యే ని కోరారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ తన వంతు సహకారం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మొగిలి, నారాయణ, ఈశ్వరమ్మ సుమన్, పూర్ణచందర్ పాల్గొన్నారు.



కేసిఆర్,కేటీఆర్‌ల దిష్టి బొమ్మ దగ్ధం

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ అధ్వర్యంలో ఆదివారం కేసీఆర్, కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ముకిరాల మధు వంశీ కృష్ణ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు చిట్యాలలో దిష్టిబొమ్మలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే టీఎస్‌పీఎస్ పేపర్ లీకేజీ అయ్యిందన్నారు. కారకులను వెంటనే శిక్షించాలన్నారు. కేసీఆర్,కేటిఆర్ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, హరీష్ రావు పేపర్ లీకేజీ కి నైతిక భాధ్యత వహించాలని అన్నారు. ప్రభుత్య ఉద్యోగులు అక్రమంగా పేపర్లు అమ్ముకోవడం సిగ్గు చేటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిలుకల రాయకోమురు,ఎంపీటీసీ ధబ్బెట అనిల్,మండల యూత్ ఉపాధ్యక్షులు అల్లకొండ కుమార్,గ్రామ శాఖ సహాయ కార్యదర్శి చిలుముల రాజమొగిలి, యూత్ నాయకులు లటికే రాజు, వేణు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన మసీదు ప్రారంభోత్సవం

నవతెలంగాణ-కాజీపేట



గ్రేటర్ వరంగల్ కాజీపేట పట్టణ 62వ డివిజన్ పరిధిలోని రెహ్మాత్ నగర్ నందు చోటా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేసిన చోట మసీద్ ప్రారంభ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ హాజరై మసీద్‌ను ప్రారంభించారు. అనంతరం కమిటీ సభ్యులు కార్పొరేటర్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో రఫీ, కాజాసాహెబ్, అస్గర్, సుభాన్, గౌస్, యాసిన్, హఫీజ్, రెహముదిన్, రఫీ, అంజాద్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోనిశేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్దానం చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావును ఆదివారం తన గృహంలో బీఆర్ఎష్ రాష్ట్ర యువ నాయకులు కొవ్వూరి శ్రీకర్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఆయన వెంట పార్టీ మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

పుట్టినరోజు వేడుకలకు హాజరైన ప్రవీణ్

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రం ప్రేమ్ నగర్ కి చెందిన తుల రణధీర్ కుమారుడి ప్రధమ పుట్టినరోజు వేడుకకు ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ హాజరై అద్వైత్ నీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయం నాయక్, బి.ఆర్.ఎస్ యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ కోగిల మహేష్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ శీలం మధు,మండల యువజన విభాగం అధ్యక్షుడు బైకానీ సాగర్, భూష బోయిన రమేష్, పొగాకుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సిరి మల్టీస్పెషాలిటి క్లినిక్ ప్రారంభం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



హనుమకొండ లోని గోపాలపురంలో సిరి మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ఆదివారం ప్రారంభించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ యాకూబ్ పాషా, కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ హాజరై మాట్లాడారు. ఇలాంటి హాస్పిటల్స్ ఈ ఏరియాలోకి రావడం సంతోషకరమైన విషయం అన్నారు. దీనిని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. డాక్టర్ బింగి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తమ క్లినిక్ లో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, డాక్టర్ వెంకటరత్నం, డాక్టర్ రాజీవ్, హాస్పటల్ యజమాన్యం సిబ్బంది స్టాఫ్ శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీకి ఓట్లడిగే హక్కు లేదు : సీపీఐ

నవతెలంగాణ-హనుమకొండ

విభజన హామీలు నెరవేర్చలేని కేంద్ర బిజెపి ప్రభుత్వానికి తెలంగాణలో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి విమర్శించారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం పట్ల బీజేపీ వివక్షతో వ్యవహరిస్తున్నదని అన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ తో పాటు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు జాతీయ హెూదా హామీలపై మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క అడుగు ముందుకు పడలేదని తెలిపారు. బిజెపి, ఎన్డీయే అణచివేత వైఖరిని ఎండగట్టేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో సిపిఐ ప్రజాపోరు యాత్రను ప్రారంభిస్తున్నదని తెలిపారు. తెలంగాణ కోసం పోరాడిన లౌకిక పార్టీల మద్దతు కూడగట్టి విభజన హామీల అమలుకు జాతీయ స్థాయిలో పోరాడుతామని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాటాడుతూ సిపిఐ ప్రజాపోరు యాత్ర బయ్యారంలో ఈ నెల 25న ప్రారంభమై ఏప్రిల్ 5న హనుమకొండలో ముగుస్తుందని తెలిపారు. ముగింపు సభ హనుమకొండ కుడా మైదానంలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా హాజరుకానున్నారని తెలిపారు. అనంతరం యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అలాగే వడగండ్లు, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన పంటలను పరిశీలించేందుకు మండల స్థాయిలో అధికారులచే కమిటీలు వేసి పంట నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య, జిల్లాల కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, సిహెచ్ రాజారెడ్డి, బి. విజయ సారథి, రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వర్ రావు, పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా, మద్దెల ఎల్లేష్, నాయకులు ఆదరి శ్రీనివాస్, మారుపాక అనిల్, దండు లక్ష్మణ్, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి తదితరులు పాల్గొన్నారు.



ప్రజల చైతన్యం పై జన చైతన్య కళాయాత్ర

వారం రోజుల నుండి మండల వ్యాప్తంగా విస్తృత పర్యటన

నవతెలంగాణ- తాడ్వాయి

ప్రజల్లో మూఢనమ్మకాలను తొలగించి, చైతన్యవంతం చేయడానికి గత వారం రోజుల నుండి తెలంగాణ సమాజం విద్యార్థి భవిత డైరెక్టర్ పోరిక సర్ధార్ నాయక్ సహకారంతో, జన చైతన్య జాగతి కళాయాత్ర కోఆర్డినేటర్ పోరిక శ్యామ్‌నాయక్ ఆధ్వర్యంలో వారం రోజుల నుండి మండలంలోని గ్రామాలలో ఆట, పాటలు, నత్యాల ద్వారా జన చైతన్య కళ జాగతి కలయాత్ర, కళారూపాలను ప్రదర్శించి చైతన్య కార్యక్రమం నిర్వహించారు. మూఢనమ్మకాల నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, సాంఘిక దురాచారాలు రూపుమాపటం తదితర జానపద కళారూపాలు జానపద గేయాలు, నత్యాలు, నాటికలు, గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ సమాజం విద్యార్థి భవిత డైరెక్టర్ పోరిక సర్ధార్ నాయక్ మాట్లాడుతూ మూఢనమ్మకాల సాంఘిక దురాచారాలను ప్రజలు వీడనాడాలని తెలిపారు. మూఢనమ్మకాల నిర్మూలన కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని తెలిపారు. స్వచ్ఛభారత్, నిరక్షరాస్యత నిర్మూలన, ఓటు సద్వినియోగం తదితర అంశాలపై విజ్ఞానవంతులుగా కావాలన్నారు. జన చైతన్య జాగతి కలయాత్ర కోఆర్డినేటర్ పోరిక శ్యాం నాయక్ మాట్లాడుతూ తన 70వ పుట్టినరోజు పురస్కరించుకొని 70 గ్రామాలలో ప్రజలను చైతన్యవంతం చేయడానికి జన చైతన్య కళాయాత్ర చేపట్టామన అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు బూసికొండ రవీందర్, బోదానందదాసి వనమాల, రంజిత్ అరుణ్ కుర్రి చిరంజీవి దూడపాక రాజేందర్ బొమ్మకంటి అర్జున్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి : కూరెళ్ల రామాచారి

నవతెలంగాణ-వెంకటాపూర్

అకాల వడగండ్ల వర్షాలతో పంటలు తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతుబంధు జిల్లా నాయకులు కూరెళ్ళ రామాచారి కూరెళ్ళ రామాచారి ప్రభుత్వాన్ని కోరారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో పంటలు చేతికొచ్చే సమయానికి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, అధికారులతో సర్వే చేపించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు,



ప్రయాణంలో ప్రాణాలకు రక్షణ హెల్మెట్ : ఎస్సై

నవతెలంగాణ - చెన్నారావుపేట

వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణిస్తే ప్రమాద సమయంలో అది ప్రాణాలకు రక్షణగా ఉంటుందని ఎస్ఐ తోట మహేందర్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రయాణికులకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా నిర్లక్ష్యం వహిస్తూవాహనాలపై నడుపుతూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించిప్రయాణాలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరల పట్ల ప్రతిప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఇస్తారు , శివకుమార్, లు పాల్గొన్నారు.



'క్యూ న్యూస్‌పై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ - శాయంపేట

నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై అసభ్యకరంగా, వ్యతిరేకంగా మాట్లాడుతున్న తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ ఛానల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారత జాగృతి యువత రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ అధికారులను కోరారు. ఆదివారం క్యూ న్యూస్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఇన్చార్జి ఆఫీసర్ స్వామి నాయక్ ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ భారత జాగతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ లో ప్రచురితమైన కథనాలు సరైనవి కావని, ఆమెపై వ్యతిరేకంగా, అసభ్యకరంగా వాక్యానించడం సరైంది కాదని తెలిపారు. అబద్దాలను కూడా నిజాలుగా చిత్రీకరించి చూపిస్తున్న ఛానల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ కవితపై ఇష్ట రాజ్యాంగ అసత్య ప్రచారాలు చేస్తున్న తీన్మార్ మల్లన్న పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్టి రమేష్, మూల మనోజ్, శివ పాల్గొన్నారు.

మహిళా కళాకారులకు చీరల పంపిణీ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కళ్లెం గ్రామంలో కోలాట మహిళా కళాకారులకు చీరలను మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు ఆదివారం పంపిణీ చేశారు. గ్రామంలో 45 మంది కోలాట కళాకారులకు ఉచితంగా చీరల పంపిణీ చేసి తమ సేవ ధాతృత్వాన్ని చాటుకున్నారు. సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టి తనవంతు సహాయ సహకారాన్ని అందించారు. కళాకారులు ఆంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు.

వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన యువ నాయకుడు బబ్బూరి రమ శ్రీకాంత్ గౌడ్ వివాహ వార్షికోత్సవ వేడుకలను సీతారాంపురంలోని ప్రేమ సదనం ఆశ్రమంలో వారి కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం వృద్ధ శరణాలయంలో అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు మాట్లాడుతూ ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్న శ్రీకాంత్ గౌడ్ రమ దంపతులు నిండునూరేళ్ల సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బబ్బూరి నాగరాజు గౌడ్, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, ప్రేమ సదనం ఆశ్రమ ఇన్చార్జ్ బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో రైతన్నలకు అపార నష్టం

మొక్కజొన్న పంట నేలమట్టం - తడిసి ముద్దయిన మిర్చి - కూలిన ఇండ్లు, నేలకొరిగిన వృక్షాలు, విద్యుత్ స్తంభాలు - పిడుగుపాటుతో పశువులు మృతి - ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్













నవతెలంగాణ-కేసముద్రం రూరల్

అకాల వర్షంతో నష్ట పోయిన రైతాంగాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పాపారావు, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి మారుతినేని పాపారావు డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను ఆదివారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దాదాపు వేల ఎకరాలలో అకాల వర్షానికి మొక్కజొన్న పంట దెబ్బతిని రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంట నష్టం అంచనా వేసి ప్రకృతి విపత్తు సాయం క్రింద నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి, రైతన్నలు మనోధైర్యం కోల్పోకుండా పోరాటాలకు సిద్ధమై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి తమ హక్కులను రాబట్టుకోవాలని కోరారు. కేసముద్రం మండలంలో ధన్నసరి శివారు కోత్తురు రైతు సారంపల్లి సంజీవ, సోమిరెడ్డి, వెంకటగిరి రైతు కంచ గౌరయ్య,ఉప్పరపల్లి గ్రామ రైతు కోప్పరి రాజు,మంచాల రాంబాబు, మంచాల రవి, కేసముద్రం విలేజ్ లక్కాకుల సత్యనారాయణ,తోట నాగయ్య, తాళ్లపూసలపెల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోడిశాల వెంకన్న, అమీనపురం గ్రామంలో రైతు సంఘం నాయకులు నీరుటి జలంధర్ పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల నాయకులు చాగంటి కిషన్, రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు పిప్పల్లారెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు, ఏనుగు సూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కడగండ్లు మిగిల్చిన వడగండ్ల వాన

శనివారం రాత్రి కురిసిన అకాల వర్షం కేసముద్రం మండలం కల్వల గ్రామంలో నష్టపోయిన మొక్కజొన్న పంటలను కాంగ్రెస్ కల్వల గ్రామ పార్టీ అధ్వర్యంలో సందర్శించి, రైతులకు పంట నష్టం క్రింద ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండి శ్రీను ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కొంతం స్వరూప శ్రీనివాస్‌లు మాట్లాడుతూ అకాల కడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులకు కడగండ్లు మాత్రమే మిగిలాయని, చేతికి అందివచ్చిన పంట నష్టంతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారన్నారు. ఇప్పటికే వర్షాకాలం పంట లేక, ఇప్పుడు అధిక పెట్టుబడులతో సాగు చేసిన రైతులకు ప్రకృతి సహకరించక పోవడం బాధాకరమన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలేదని, ఉన్నా కమిషన్ కటింగ్‌లతో సతమతమవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నష్టపోయిన మొక్కజొన్న, పొగాకు రైతులు

బయ్యారం : రెక్కలు ముక్కలు చేసుకొని ఎన్నో ఆశలతో అరుగాలం కష్టించి పండించిన పంటల పై వరుణదేవుడు రైతన్నల ఆశల పై నీళ్ల చల్లాడు. పంట పండించి అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్న రైతుకు వరుణ దేవుడు నిరాశ కలిగించాడు. ఒక్కసారిగా వచ్చిన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి కల్లాలలో, రోడ్లపై ఆరబెట్టిన మొక్కజొన్న ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. సాగులో, కళ్ళల్లో ఉన్న పొగాకు పంటకి తీవ్ర నష్టం వాటిల్లింది. ఆదివారం తెల్లవారుజామున మండలంలో అకాల వర్షం కారణంగా మొక్కజొన్న, మిర్చి, మామిడి తోటల రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంట చేతికి వచ్చిందని సంబర పడే లోపు అనుకోకుండా కురిసిన వర్షానికి నష్టపోయిన పంటలను చూసి అన్నదాతలు ఏమి చేయాలో పలుపోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఈదురుగాలులతో రోడ్ల పై భారీ చెట్లు రహదారికి అడ్డంగా పడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

అకాల వర్షం... అపార నష్టం...

చిన్నగూడూరు : మండలంలోని పగిడిపల్లి గ్రామం బాబోజీ తండా రైతులు తుఫాన్ ప్రభావంతో మిర్చి దగ్గరకు చేర్చి టార్పీలీన్, పట్టాలు కప్పారు. శనివారం రాత్రి ఈదురుగాలులతో సుమారుగా రెండు గంటలు పాటు వడగాలులతో వర్షం పడింది. మిర్చి కల్లాల చుట్టూ నీళ్లు నిలిచాయి. మిర్చి పై పట్టాలు ఎంత కప్పినప్పటికీ మిర్చి తడిసి ముద్దయిందిదని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో రెండు రోజుల పాటు వర్షం ఉందని వాతావరణ శాఖాధికారులు పేర్కొంటున్నారని రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు.

పిడుగు పడి 5 గొర్రెలు మృతి

జఫర్‌గడ్ : మండలంలోని కూనూరు గ్రామంలో శనివారం సాయంత్రం రాత్రి ఉరుముల మెరుపులతో భారీ వర్షకురస్తూ పిడుగు పడి కూనూరు గ్రామానికి చెందిన ముక్కెర కొమురయ్య, సురయ్య, కొమురయ్య, నాగరాజు, ఆగేయ్యలకు సంబంధించిన గొర్రెలు రోజువారీగా వ్యవసాయ బావి వద్ద గొర్రెల మందను ఉంచారు. గొర్ల కాపరులు అక్కడే కాపలాగా ఉన్నారు. వెంటనే అప్రమత్తమై మీగుత గొర్రెలను కాపోడుకోగలిగారు. చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలని వారు కోరారు.

వానలకు నష్టపోతున్న రైతులు...

బచ్చన్నపేట : గత రెండు రోజులుగా రాత్రిపూట కురుస్తున్న వర్షాలకు మండలంలోని రైతులు తీవ్ర నష్ట పాలయ్యారు. శుక్ర, శనివారం రాత్రి కురిసిన వర్షాలకు మండలంలోని మామిడి తోటలలోని మామిడికాయలు పూర్తిగా రాలిపోయి తీవ్ర నష్టానికి గురయ్యారు.మండలంలోని పోచన్నపేట, చిన్నరాంచెర్లలతో పాటు వివిధ గ్రామాలలో రైతుల పంటలు కూడా నష్టపోయినట్లు తెలిసింది. వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని పరిశీలించి నష్టపరిహారం అందే విధంగా చూడాలని రైతులు కోరారు.

అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలు

స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలో అకాల వర్షానికి కోమటిగూడెం, బోయిని గూడెం, ఇప్పగూడెం, సముద్రాల, చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఇండ్లు దెబ్బతిన్నాయి. కొండాపూర్, కొమ్ముగుట్ట, శ్రీపతిపల్లి, తదితర గ్రామాల్లో ప్రధానంగా మొక్కజొన్న, వరి పంట నష్టం జరిగింది. రాత్రి కురిసిన వడగండ్ల వానకు వరి పంట వడ్లు రాలాయి. మొక్కజొన్న పంట నేలవాలాయి. వరి, మొక్క జొన్న, మిర్చి కలిపి ఘన్‌పూర్ మండలంలో 174 ఎకరాలు, చిల్పూర్ మండలంలో 207 అన్ని గ్రామాల్లో వరి, మొక్కజొన్న దెబ్బతిన్నాయని మండల వ్యవసాయాధికారి చంద్రన్ కుమార్ తెలిపారు.

నేల రాలిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి : సీపీఎం

అకాల వర్షం కారణంగా నేలరాలిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, వెంకటాద్రిపేట ఎంపీటీసీ ఎన్నకూస కుమార్ డిమాండ్ చేశారు. నిన్నటి అకాల వర్షం కారణంగా ఘన్‌పూర్,చిల్పూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో వరి, మొక్కజొన్న, మిర్చిపంటలు దెబ్బతిన్నాయన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన పంటలను గుర్తించి ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వరి పైరును పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి

కొడకండ్ల : కొడకండ్ల మండలంలో శనివారం రాత్రి ఈదురు గాలులతో ఉరుములు మెరుపులతో రాళ్ల వర్షం కురిసి వరి పంటకు భారీ నష్టం వాటిల్లింది. ఆదివారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండలంలోని రంగాపురం గ్రామంలో దెబ్బతిన్న వరి పంటను జిల్లా కలెక్టర్ శివలింగయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి రైతులు వేసిన వరి పంటతో పాటు మామిడి, మొక్కజొన్న, మిర్చితోపాటు అన్ని రకాల పంటలకు నష్టం జరిగిందని అధికారులతో సర్వే చేయించి రైతులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, రెవెన్యూ అధికారులుతో పాటు రంగాపురం సర్పంచ్ వల్లూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షానికి ఇల్లు నేల మట్టం కాగా ఏడున్నద్దుల రంగాపురం, రామవరం గ్రామాల్లో ఇండ్ల పై ఉన్న రేకులు లేచిపోగా ఇంట్లో ఉన్న సామాగ్రి అంత తడిసి ముద్దవ్వడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈదురు గాలులకు రోడ్లపై ఉన్న పెద్ద పెద్ద వృక్షాలు విరిగి రోడ్లపై పడడంతో పాటు గ్రామాల్లో పెద్దపెద్ద చెట్లు విరిగి పడడంతో కొన్ని ఇండ్లు పూర్తిగా నేలమట్టమైనాయి. అధికారులు గ్రామాల వారీగా సర్వేలు నిర్వహించి నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులనుకోరారు. మండలం పూర్తిగా 24 గంటల పాటు అంధకారంలో మగ్గిపోయింది.

వడగండ్ల వానతో రూ 1.5 కోట్ల పంట నష్టం

పెద్దవంగర : అన్నదాతల ఆశలు నేలరాలాయి. కోటి ఆశలతో ఆరుగాలం కష్టించి పండించిన పంట అకాల వడగండ్ల వానకు నీళ్ల పాలయింది. పాలకులు అలసత్వం ప్రదర్శించినా.. ప్రకృతి ఆగ్రహించినా రైతన్నే బలవుతున్నాడు. ఎన్నో కష్టనష్టాలకోర్చి సాగు చేసిన పంటలు చేతికందే సమయంలో అకాల వర్షం రైతులకు భారీ నష్టం చేకూర్చింది. మండల వ్యాప్తంగా శనివారం రాత్రి కురిసిన అకాల వడగండ్ల వానకు రైతాంగం పంటలను తీవ్రంగా నష్టపోయింది. గ్రామాల్లో ఈదురుగాలులు, అకాల వర్షానికి పంటలు వేలాది ఎకరాల్లో నేలరాలి, చేతికి అందకుండా పోయాయి. కోతకు సిద్ధంగా ఉన్న పంటలు వరి, మిర్చి, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు పూర్తిగా దెబ్బతిన్నాయి. కూరగాయల తోటలు, మామిడి కాయలు నేలకొరగడంతో అన్నదాతలు కన్నీరు మున్నీరవుతున్నారు. వడ్డెకొత్తపల్లి, పెద్దవంగర, కొరిపెల్లి, గ్రామాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు, ఇంటి పై కప్పులు నేలకూలాయి. పోచారం గ్రామంలో పాడి గేదె మృతి చెందింది. కాగా మండలంలో 2,725 ఎకరాల్లో పంట అకాల వర్షానికి ధ్వంసం అయినట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. పంట నష్టం సుమారుగా రూ 1.5 కోట్లు సంభవించినట్లు అధికారులు నిర్ధారించారు. 1,055 మంది రైతులను నష్టపరిహారం కోసం గుర్తించినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని చిట్యాల, బొమ్మకల్, రెడ్డికుంట తండాల్లో కలెక్టర్ శశాంక పర్యటించి, పంట నష్టాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీరామ్ సుధీర్, శ్రీరామ్ సంజయ్ కుమార్, బానోత్ రవీందర్ నాయక్, రైతులు ఉన్నారు.

ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందించాలి

తొర్రూర్ రూరల్ : తొర్రూర్ మండలంలో అరిపిరాల, మడిపల్లి, మాటేడు, ఫతేపురం ,చీకటాయపాలెం, ఖానాపురం, అమర్ సింగ్ తండా మొత్తం 19 గ్రామాలలో మొక్కజొన్న పంట1500 ఎకరాలలో, వరి పంట 2500 ఎకరాలలో, మిర్చి పంట 290 ఎకరాలలో, సుమారు 2000 మంది రైతుల పంట 5820 ఎకరాలలో పంట తీవ్రంగా నష్టపోయిందని మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ తెలిపారు. అలాగే మామిడి రైతు కూడా తీవ్రంగా నష్టపోయి మండల వ్యాప్తంగా 8 గ్రామాలలో 225 మంది రైతుల1025 ఎకరాలలో మామిడి పంట తీవ్రంగా నష్టపోయి మామిడికాయలు రాలే అని మండల ఉద్యానవన శాఖ అధికారి రాకేష్ తెలిపారు. అలాగే పుచ్చతోట 25 ఎకరాలలో తీవ్ర నష్టం జరిగిందని అధికారులు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అధికారుల ద్వారా నివేదికలు తెప్పించుకొని రైతులను ఆదుకోవాలని మండల వ్యాప్తంగా రైతులు కోరారు.

వడగండ్ల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

తొర్రూరు మండలంలో అకాల వర్షాలు, వడగండ్ల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు కోరారు. ఆదివారం మండలం లోని మాటేడు,హరిపిరాల గ్రామాల్లో అకాల వర్షాలు వడగండ్ల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల వరి, మొక్కజొన్న,మిరప, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.ఆరుగాలం కష్టించి పని చేసిన రైతులకు అకాల వర్షాలు తీవ్ర నష్టం చేశాయని అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపి త్వరగా రైతులకు నష్టపరిహారం అందేలా కృషి చేయాలని కోరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, రాయపురం రాజకుమార్,వడ్లకొండ రవి, బాగాల నవీన్ రెడ్డి, గడ్డం నరేందర్, నూకల నవీన్, పెండ్యాల గణేష్ పాల్గొన్నారు.

అకాల వర్షం... రైతన్నకు శాపం...

కొత్తగూడ : మండలంలోని పలు గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురవగా, గోపాలపురం, కార్లాయి, బత్తుల పెల్లి గ్రామాలలో వడగండ్ల వాన కురవడంతో భారీ వృక్షాలు, కరెంట్ స్తంబాలు విరిగిపడటంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈవర్షాల వల్ల చేతికోచ్చిన మొక్కజొన్న పంట నేల వాలిపోయాయి.కొత్తగూడ నుండి గూడూరు వెళ్లే మార్గంలో రోడ్డుకు అడ్డంగా కరెంట్ స్తంభం విరిగి పడటంతో రాకపోకలు నిలిచిపోయాయి.అంతేకాకుండా లక్నెపల్లి వద్ద, పాకాల సమీపంలో చెట్లు విరిగిపడటంతో 24 గంటలకు పైగా విద్యుత్ అంతరాయం కలగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్ : అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య అన్నారు.ఆదివారం చిల్పూర్ మండలంశ్రీపతిపల్లి, కొండాపూర్, లింగంపల్లి, మల్కాపూర్, నిన్న కురిసిన భారీ వర్షప్రభావం వలన దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వ పరంగా న్యాయం జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక అందజేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, తహశీల్దార్ విమల, ఏఓ చంద్రన్ కుమార్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, మండల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి, ప్రసాద్, అశోక్, ఏఈఓ, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో 334 ఎకరాల్లో పంట నష్టం

పాలకుర్తి : పాలకుర్తి మండలంలో శనివారం రాత్రి ఆదివారం తెల్లవారుజామున ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షంతో పాటు వీచిన ఈదురు గాలులకు పంటలు నేలమట్టమయ్యాయి. పాలకుర్తి మండలంలో 13 గ్రామాల్లోని 128 మంది రైతులకు చెందిన వివిధ రకాల పంటలు భారీ వర్షానికి, ఈదురు గాలులకు నేలమట్టమయ్యాయి. ఈదురు గాలులకు, భారీ వర్షానికి 334 ఎకరాల్లో పంటలు నష్టపోయాయని పాలకుర్తి వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు అజ్మీర పరశురాం నాయక్ తెలిపారు. 120 ఎకరాల్లో వరి పంట, 144 ఎకరాల్లో మొక్కజొన్న పంట, 20 ఎకరాల్లో మిర్చి, 50 ఎకరాల్లో మామిడి పంటలకు నష్టం వాటిల్లిందని, ప్రాథమిక అంచనా నిమిత్తం సర్వే నిర్వహించి నివేదికను కలెక్టర్‌కు అందజేశామని తెలిపారు.

గుడిపై చెట్టు పడి రైతు మృతి

గూడూరు : మండలంలోని చిన్న ఎల్లాపురం గ్రామపంచాయతీకి చెందిన రైతు ధరావత్ శంకర్ (43) శనివారం రాత్రి ఉరుముల మెరుపులతో కూడిన వర్షానికి చెట్టుపై పిడుగు పడిన ఘటనలో గుడి కూలిపోవడంతో అక్కడకక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ధరావత్ శంకర్, జై ఏరియా ఇద్దరు కలిసి తన మొక్కజొన్న చేనుకు శనివారం రాత్రి వెళ్లారు. అర్ధరాత్రి ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం రావడంతో సేద తీర్చేందుకు పక్కనే ఉన్న గుడి వద్దకు వెళ్లారు. గుడి వద్దకు వెళ్లిన క్రమంలో చెట్టు పైన పిడుగుపాటు పడడంతో గుడి కూలిపోతుంది శంకర్ అక్కడికక్కడే మృతి చెందగా ఏరియాకు రెండు కాళ్లు విరిగిపోయాయి. సమాచారం తెలుసుకున్న తండావాసులు అక్కడికి చేరుకొని ఏరియాలో చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రెక్కడితేగానే డొక్క నిండని రైతు కుటుంబానికి చెందిన శంకర్ మృతి చెందడంతో కుటుంబం దుక్క సాగరంలో మునిగింది. తక్షణమే వారి కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

గూడూరు : పిడుగుపాటుతో గుడి కింద రైతు శంకర మృతి చెందిన సంఘటన తెలియగానే మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ చిన్నలాపురం చేరుకుని సంఘటన వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.కాళ్లు విరిగిన ఏరియా ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. శంకర్ కుటుంబానికి నష్టపరిహారం అందించేలా చూస్తానని అన్నారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకష్టారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు... అండగా ఉంటా : మంత్రి ఎర్రబెల్లి

పెద్దవంగర : అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దు... ప్రభుత్వంతోపాటు, తాను అన్నదాతలకు అండగా ఉంటానని... నష్టపోయిన పంట వివరాలను అంచనా వేస్తున్నాం, పంట నష్ట వివరాల నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపుతాం... నష్టపోయిన రైతులందరినీ ఆదుకునేందుకు కృషి చేస్తామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతులకు హామీ ఇచ్చారు. పంట నష్టం వివరాలు తెలుసుకోవడానికి మంత్రి ఎర్రబెల్లి మండలంలోని చిట్యాల, బొమ్మకల్, రెడ్డికుంట తండా, రామచంద్రు తండా, పోచారం, వడ్డెకొత్తపల్లి, అమర్ సింగ్ తండాల్లో మంత్రి ఎర్రబెల్లి జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి పర్యటించారు. రైతులతో మాట్లాడి, పంటల నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నష్టపోయిన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించాలని అధికారులను ఆదేశించారు. రైతులెవరూ అధైర్యపడవద్దని, ప్రభుత్వంతోపాటు తాను అన్నదాతలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వ్యవసాయ అధికారులు నష్టపోయిన పంట వివరాలను గ్రామాల వారీగా సేకరిస్తున్నారని చెప్పారు. అధికారులు వివరాల సేకరణ పూర్తయిన అనంతరం నివేదికను ప్రభుత్వానికి పంపించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైతే సీఎంతోపాటు వ్యవసాయ శాఖ మంత్రితో తానే స్వయంగా మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. కాగా మండలంలో కురిసిన అకాల వర్షానికి అపార నష్టం వాటిల్లింది. వడ్డెకొత్తపల్లి, పెద్దవంగర, కొరిపెల్లి, గ్రామాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు, ఇంటి పై కప్పులు నేలకూలాయి. పోచారం గ్రామంలో పాడి గేదె మృతి చెందింది. కాగా మండలంలో 2,725 ఎకరాల్లో పంట అకాల వర్షానికి ధ్వంసం అయినట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. పంట నష్టం సుమారుగా రూ 1.5 కోట్లు సంభవించినట్లు అధికారులు నిర్ధారించారు. 1,055 మంది రైతులను నష్టపరిహారం కోసం గుర్తించినట్లు అధికారులు తెలిపారు. మంత్రి వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, నెహ్రూ నాయక్, శ్రీరామ్ సుధీర్, శ్రీరామ్ సంజయ్ కుమార్, సోమ నరసింహారెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, పాలకుర్తి యాదగిరిరావు, ఈదునూరి శ్రీనివాస్, బానోత్ రవీందర్ నాయక్, రావుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

పంట నష్టం పై క్షేత్ర పరిశీలన :
మండల వ్యవసాయ అధికారి నేలకుర్తి రవీందర్ రెడ్డి

నెల్లికుదురు : మండలంలోని వివిధ గ్రామాలలో వ్యవసాయ అధికారులు పంట నష్టం పై క్షేత్ర పరిశీలన చేసినట్లు మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో వరి పంట మొక్కజొన్న, మిరపపంటలపై సర్వే ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లికుదురు, చిన్నముప్పారం, ఆలేరు, మునిగలవీడు, వివిధ గ్రామాలలో క్షేత్ర పరిశీలన చేసి పంట నష్టం వివరాలు సేకరించడం జరిగిందని తెలిపారు. మండలంలోని సుమారు మొక్కజొన్న పంట 15 ఎకరాలపై పైనే నష్టం జరగవచ్చునని, అంచనాలు వేస్తున్నామని తెలిపారు. మండలంలో ఎక్కువ మొత్తంలో మొక్కజొన్న పంట నష్టం జరిగిందని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు వడగండ్ల వర్షానికి రాళ్లకు పంట నష్టం జరిగిందని తెలపగానే వారి పంట చేన్ల వద్దకు వెళ్లి పరిశీలిస్తున్నమన్నారు. నివేదికను పై అధికారులకు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం రైతు బంధు సమన్వయ కర్త వెంకటేశ్వర రెడ్డి,ఏఈవోలు ముజాహిద్ ప్రవీణ్ ప్రతిభా శిరీష రైతులు తదితరులు పాల్గొన్నారు.





















వర్షాలకు నేలకొరిగిన ఇల్లు : బాధితురాలు సుగుణమ్మ

నెల్లికుదురు : రాత్రి అకాల వడగండ్ల వర్షం రాళ్ల వర్షం కురిసి మండలంలోని మదనతోర్తి గ్రామంలో ఇద్దరి ఇల్లు దెబ్బ తిన్నాయని బాధితురాలు కుక్క సుగుణమ్మ నర్సయ్యలు తెలిపారు. ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మదంతుర్తి గ్రామానికి చెందిన కుక్క సుగుణమ్మను, వడ్లకొండ నరసయ్యలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి అదుకోవాలని కోరుతున్నారు.

గుండెపోటుతో సీపీఎం సానుభూతి పరుడు మృతి

నవతెలంగాణ-గార్ల



మండలంలోని ముత్తితండాకు చెందిన సిపిఎం సీనియర్ నాయ కులు ధారావత్ పాండ్య(75) ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. పాండ్యముత్తితండా గ్రామంలో ఎన్నో అటు పోటులను ఎదుర్కొని సిపిఎం పార్టీని స్థాపించడంలో ఎనలేని కృషిచేశారు. మండల సిపిఎం సీనియర్ నాయకులు ఐతపుమంగపతిరావు ప్రోత్సాహంతో తెల్ల రాయిగుట్ట కార్మికుల సమస్యలపై సిఐటియు నాయకులుగా పనిచేశారు. తుదిశ్వాస వరకు సిపిఎంలో కొనసాగుతూ ప్రస్తుతం సిపిఎం అధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్ర ప్రచారాన్ని కోరుతూ గ్రామంలో నిర్వహించిన పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. పాండ్య మృతదేహంపై సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం ఎర్ర జెండాను కప్పి నివాళులు అర్పించారు.పాండ్య కుటుంబసభ్యులకు ప్రగాఢసంతాప సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం జిల్లా,మండల నాయకులు భూక్య హరి, వి.వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, సీతంపేట ఎంపిటీసి గుండె బోయిన నాగమణి తదితరులు ఉన్నారు.

మెడిసిన్ విద్యార్థికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పెద్దవంగర




ఎంబీబీఎస్ చదువుతున్న మండల కేంద్రానికి చెందిన నిరుపేద విద్యార్థి కుక్కల ప్రవీణ్‌కు తొర్రూర్ యాదవ ఎంప్లాయిస్ సొసైటీ నాయకులు రూ. 20 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొలుపుల వీరసోములు, చిక్కాల సతీష్‌లు విద్యార్థి ప్రవీణ్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక పేద విద్యార్థికి సహాయం చేయటం వల్ల వారి జీవితానికి ఎంతో భవిష్యత్తు ఇచ్చిన వారవుతారన్నారు. ప్రవీణ్ రాబోయే రోజుల్లో వైద్యుడిగా పేదలకు ఉత్తమ సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యాదవ ఎంప్లాయిస్ సొసైటీ కోశాధికారి వెంకటేశ్వర్లు, సలహాదారులు బుచ్చిరాములు, సోమయ్య, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్ యాదవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-బిదేవరుప్పుల



మండల కేంద్రంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటించి పలు అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి దేవరుప్పుల గ్రామ ముఖ్య కూడళ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల టీవీని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయగా పరిశీలించారు.అనంతరం దేవరుప్పుల గ్రామానికి చెందిన రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో 5 లక్షల రూపాయల వ్యయంతో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుల సంఘాల కమ్యూనిటీ భవనాలు ఆత్మగౌరానికి ప్రత్యేకగా నిలుస్తాయని అన్నివర్గాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఈదునూరి రమాదేవి నరసింహారెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం,మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్, ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి, మండల రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ ఈదునూరి నర్సింహారెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు లొడంగి వెంకటేశ్వర్లు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య, ఆలకుంట్ల యాదగిరి,బొందుగుల సోమయ్య, చిలుపురం సోమయ్య, బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 21న జరిగే కవి గాయక సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ

ప్రపంచ కవితా దినోత్సవం,తెలుగు సంవత్సరాది ఉగాది పురస్కరించుకుని ఈనెల 21న జనగామలో జరిగే కవి గాయక సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ పట్టణంలోని గణేష్‌వాడలో ఆదివారం ఆవిష్కరించారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు గణేష్ వాడలోని వినాయక గుడి ప్రాంగణంలో జరుగుతుందని, కవులు, కళాకారులు పాల్గొని కవితలు పాటలు గానం చేస్తారు. బమ్మెర పోతన సాహిత్య వేదిక వ్యవస్థాపకులు, కల్నల్ మాచర్ల బిక్షపతి, హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య, విశ్వంభర సాహిత్య సంస్థ వ్యవస్థాపకులు రేణుకుంట్ల మురళి, బహుజన సాహిత్య, సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు నక్క సురేష్ అతిథులుగా పాల్గొంటారు.పోస్టర్ ఆవిష్కరణలో కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి,కవులు జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి అయిలా సోమనర్సింహచారి, లగిశెట్టి ప్రభాకర్, నక్క సురేష్, చిలుమోజు సాయికిరణ్ అంబల శివనాథ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-జఫర్‌గడ్

1990-91 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకోవడంతో పాటు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశలో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేవూరి రమేష్, సిహెచ్.అశోక్, టి.కృష్ణ, ఎండి. వలి పాషా, ఎడ్ల వెంకటస్వామి, బోనగిరి నాగరాజు, తిరుమల్‌రెడ్డి, టి.సలీం, రమేష్, కట్టమల్లు, సమ్మయ్య ప్రభాకర్ రెడ్డి, రాములు, యాకయ్య, నరేందర్, తిరుపతి, వెంకటరామ్, రవీందర్, యాదగిరి పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమించాలి






నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తుపాకీ పట్టిన తొలిమహిళ మల్లు స్వరాజ్యం అని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ సాయుధ, స్వాతంత్ర్య సమరయోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత నిర్వహించారు. మోకు కనకారెడ్డి స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూకొద్ది మంది మహిళలు సమసమాజం కోసం అక్షరాన్ని, తుపాకీ తూటాను సమానంగా ఉపయోగించే ధైర్యాన్ని ముందుతరాలకు అందించడానికి జీవిస్తూ ఆరని తేజోమూర్తిగా ప్రజల హృదయాల్లో నిలుస్తారని అన్నారు.మల్లు స్వరాజ్యం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో భూస్వామ్య కుటుంబంలో భీమిరెడ్డి రామిరెడ్డి, చొక్కమ్మ పుణ్యదంపతులకు 1931వ సంవత్సరంలో జన్మించారు అని తెలిపారు. వీరికి వందలాది ఎకరాల భూవసతి ఉన్న భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ సామాన్యుల కష్టాలను సహించలేక 1945-46వ సంవత్సరంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని నిజాం సర్కారును గడగడలాడించి నైజాం గుండాల దౌర్జన్యాలను తిప్పికొట్టిన సాహసి అని అన్నారు.మల్లు స్వరాజ్యం సాయుధ పోరాటంలో అదిలాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాలో పని చేశారని అన్నారు.నాడు ప్రజల్లో నిజాము మతోన్మాద, దొరల దురహంకారాన్ని పాటల ద్వారా చైతన్య పరిచి ధైర్యం నింపారు. ఈ పోరాటాల్లో మహిళ కమాండర్‌గా పని చేశారని తెలిపారు.75 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ, ప్రజాప్రస్థానంలో ఆమె రెండు సార్లు (1978, 1983లలో) తుంగతుర్తి శాసనసభ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మద్యపాన వ్యతిరేక పోరాటంలో మల్లు స్వరాజ్యం ప్రముఖ పాత్ర పోషించారన్నారు.ఈ తరం తల్లిదండ్రులకు ఆడబిడ్డలకు ఎలా పెంచాలి అన్న ప్రశ్నకు జవాబు స్వరాజ్యం జీవిత అధ్యయనమే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు పోత్కనూరి ఉపేందర్, సుంచు విజేందర్, భూక్యా చందు నాయక్, బిట్ల గణేష్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బోట్ల శ్రావణ్, పల్లెర్ల లలిత, చిర్ర రజిత, బూడిది అంజమ్మ, చిదురాల ఉపేందర్, పాము శ్రీకాంత్, గిరి పాల్గొన్నారు.

స్వరాజ్యానికి నివాళులర్పిస్తున్న సాదుల శ్రీనివాస్

మహబూబాబాద్ : తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం ఉద్యమించిన మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఆదివారం సిపిఎం పార్టీ కార్యాలయంలోమల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభ భానోత్ సీతారాంనాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. భూమికోసం భుక్తి కోసం ప్రజా విముక్తి కోసం తాడిత పీడిత ప్రజల కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పేదల పక్షాన పోరాడినటువంటి వీర వనిత మల్లు స్వరాజ్యం అన్నారు. భూస్వామి కుటుంబంలో పుట్టి పేదల కోసం అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేసి భూములు పంచడంలో ముందుండి పోరాడిన నాయకురాలు అనిఅన్నారు.అంతేకాకుండా జాగిందారులకు జమీందారులకు భూస్వాములకు ఎదురు తిరిగి పోరాడి వారి దగ్గర ఉండబడే వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగినది. ఎన్ని కష్టనష్టాలు వచ్చినా పట్టిన ఎర్ర జెండా కోసం తన తుది శ్వాస వరకు ఆ జెండాను వదలకుండా మరణించినటువంటి వీర వనిత అనే కొని ఆడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, టౌన్ కమిటీ సభ్యులు రావుల రాజు, కుమ్మరికుంట్ల నాగన్న, యమగాని వెంకన్న, సూర్య ప్రకాష్, మోతిలాల్, వెంకటేశ్వర్లు, రమ, నరేష్ పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం జీవితం ఆదర్శం : రాపర్తి సోమయ్య

జఫర్‌గడ్ : మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పార్టీ మండల కమిటీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.స్వరాజ్యం ఆశయాలు కొనసాగిస్తామంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిపిఎం మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య మాట్లాడుతూ నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప యోధురాలు అని అన్నారు. విస్నూర్ రాపాక రామచంద్రారెడ్డి గడీలను కూచ్చేందుకు కీలక పాత్ర పోషించింది మల్లు స్వరాజ్యం అన్నారు.

నాడు నిజాం తెలంగాణలో దుష్ట పాలన కొనసాగిస్తూ దానికి మద్దతుగా గ్రామాలలో జమీందారులు, జాగిర్దారులు, పటేల్ పట్వారిలు ప్రజలను పన్నుల కట్టాలని పీడించే వారని అన్నారు. దొరలు తమ వ్యవసాయ పొలాల లో ఇంటిదగ్గర ప్రజలచే వెట్టి చాకిరి చేయించుకునే వారని మహిళలపై అతి క్రూరంగా ప్రవర్తించే వారిని ఎదురు వచ్చిన వారిని అత్యాచారాలు చేసేవారన్నారు. ఇంతటి భయానకర పరిస్థితులలో నాడు రాపాక రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ పేరుతో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో దొరకు ఎదురు తిరిగి పోరాటం కొనసాగించిందని, ఎందరో మహిళలను కదిలించి పోరాటంలో నిలిపారని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను తెలుసుకొని ఆనాటి పోరాట స్ఫూర్తిని తీసుకొని నేటి పాలకులపై పోరాటం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి షబానా, మండల కమిటీ సభ్యులు వడ్లకొండ సుధాకర్, గుండెబోయిన రాజు, కాట సుధాకర్, ఎండి ఎగ్బాల్, శీను, కార్యకర్తలు పెద్ద రాములు, శాంసోద్దీన్, వడ్లకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వరాజ్యం స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాలు : పాపారావు

కేసముద్రం రూరల్ : భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ గడ్డపై జరిగిన వీరోచిత సాయిధ రైతాంగ పోరాటంలో పసితనంలోనే పాల్గొని నైజాము రాచరిక పాలన అంతం కోసం, భూస్వాముల, దేశ్ముఖ్‌ల,రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా బంధూకు పట్టి దళ నాయకురాలై, అలుపెరుగని అవిశ్రాంత పోరాటంలో నిప్పుకనికై నింగికెగిసిన పోరు కెరటం మల్లు స్వరాజ్యం పోరాటాల స్ఫూర్తితో భవిష్యత్తులో ఉద్యమాలు కొనసాగుతాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు అన్నారు. ఆదివారం కేసముద్రం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో అమరజీవి మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు చాగంటి కిషన్, జల్లే జయరాజ్, ఏనుగు సూరారెడ్డి, పి.పుల్లా రెడ్డి, మట్టి కృష్ణ, కొంగర అర్జున్, జల్లంపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


యువతిని మోసం చేసిన యువకుడు అరెస్ట్



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రేమ పేరుతో మోసం చేసిన యువకుడిని పోలీసులు అరెస్టు చేసి కటకటాలకు పంపించిన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, ఎస్సై తాళ్ల శ్రీకాంత్‌లు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా లింగాలగణపురం మండలం చీటూరు గ్రామానికి చెందిన వాతల రీన పాలకుర్తి మండలం శాతాపురం ఎక్స్ రోడ్డు తండాకు చెందిన లాకవత్ మోహన్ (వినోద్) లు జనగామలో డిగ్రీ చేస్తున్న సమయంలో ఇద్దరికీ పరిచయం ఏర్పడి ప్రేమగా మారిందని తెలిపారు.కొన్ని సంవత్సరాల పాటు ప్రేమించుకున్నాక పెళ్లి కూడా చేసుకుంటానని అమ్మాయికి హామీ ఇచ్చి శారీరకంగా లొంగదీసుకున్నాడని, గుట్టుచప్పుడుకాకుండా మరో యువతిని గత రెండు రోజుల క్రితం వివాహం చేసుకున్నాడని తెలిపారు. హైదరాబాదులోని మియాపూర్‌లో పనిచేస్తున్న రీనా శాతాపురంలోని ఎక్స్‌రోడ్డు తండాలో యువకుని ఇంటికి వెళ్లగా అతని తల్లిదండ్రులు, అక్క, బావలు కలిసి ఫోన్ లాక్కొని తీవ్రంగా కొట్టారని వివరించారు. యువతి పాలకుర్తిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నదని, ప్రేమించి మోసం చేసి మరో యువతిని పెళ్లి చేసుకున్న యువకుడితో పాటు వారి బంధువులపై పోలీసులకు యువతి ఫిర్యాదు చేసిందని తెలిపారు. ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన యువకుడు తప్పించుకొని తిరుగుచుండగా పోలీసు గాలింపు చర్యలు చేపట్టగా నిందితుడు ఆలయ సమీపంలో గల ఆర్చి వద్ద ఉన్నాడని సమాచారంతో పోలీసులు యువకున్ని పట్టుకున్నారని తెలిపారు. రీనా ఫిర్యాదు మేరకు యువకుడ్ని అరెస్టు చేసి కటకటాలకు తరలించామని పోలీసులు తెలిపారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన గౌడ సంఘం నాయకులు



నవతెలంగాణ-పెద్దవంగర

మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం నాయకులు మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వెనుకదాసుల రామచంద్ర శర్మ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును పర్వతగిరిలోని ఆయన నివాసంలో ఆదివారం కలిశారు.గ్రామంలో కంఠమహేశ్వర ఆలయ నిర్మాణానికి, మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కంఠమహేశ్వర ఆలయానికి వెంటనే 8 లక్షలు మంజూరు చేశారు. మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి దశలవారీగా 30 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మంత్రి దయాకర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు అనపురం రవి, గౌడ సంఘం నాయకులు చంద్రమౌళి, యాకయ్య, కిషోర్, మురళి, సోమేంద్రి, రాములు, రాజు, వీరన్న, సతీష్, మల్లయ్య ఉన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నేతృత్వంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి సెర్ప్ ఉద్యోగులు ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు.సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ ప్రకటించనున్నట్లు బడ్జెట్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంత్రిని దేవరుప్పుల మండల కేంద్రంలో సెర్ప్ ఉద్యోగుల జేసీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ ఇస్తామని 2018లో టీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బడ్జెట్‌లో చేసిన ప్రకటన చేసినందుకు ఉద్యోగుల తరపున సీఎం కేసీఆర్‌కు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రి హరీశ్‌రావు, కేటీఆర్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల జేసీ నేతలు గంగాధర్‌రెడ్డి, నర్సయ్య, సుభాష్, జానయ్య, సురేఖ, వెంకట్, గిరి, మధు, దేవరుప్పుల ఏపిఎం వెంకట్ రెడ్డి, యాకన్న, శంకర్, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి సమూలంగా పేదరిక నిర్మూలన చేసేందుకు కృషి చేస్తామని ఉద్యోగులు పేర్కొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే హరిప్రియా



నవతెలంగాణ-గార్ల

మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు యలమకంటి వెంకన్న- కమలమ్మ దంపతుల కుమారుడు శ్రీకాంత్-అంజలి, మండల కేంద్రంలోని అంగన్ వాడీ టీచర్ కృష్ణకుమారి-తులసి రామ్ దంపతుల కుమారుడు సాయి కృష్ణ-అఖిల దంపతుల వివాహానికి ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకలలో ఎంపీపీ మూడ్ శివాజీ చౌహాన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, రైతుబంధు మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శీలంశెట్టి రమేష్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భూక్య మోతిలాల్, కో-ఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్, సర్పంచ్ తారాబాయి, డి. సక్రు, ఆర్.రత్నావత్ శంకర్,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ అదుపుతప్పి డ్రైవర్ మృతి



నవతెలంగాణ-బయ్యారం

ట్రాక్టర్ అదుపుతప్పి డ్రైవర్ మృతి చెందిన సంఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం శనివారం సాయంత్రం మండల కేంద్రానికి చెందిన నీలం నాగేందర్ ట్రాక్టర్ డ్రైవింగ్ చేసుకుంటూ జగ్రాబాద్ నుండి బయ్యారం వస్తుండగా నల్లాల బావి దగ్గర్లో ట్రాక్టర్ అదుపుతప్పి నాగేందర్ కిందపడి తలకు గాయం అయి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గవ్నమెంట్ ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడని, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పై కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం చేపించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం సహాయ కార్యదర్శిగా మల్లేషం

నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం జనగామ జిల్లా సహాయకార్యదర్శిగా పంబాల మల్లేషం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల ఇంచార్జ్ రెడ్డబోయిన హరి కుమార్ తెలిపారు.తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం జనగామ జిల్లా సహాయకార్యదర్శిగా పంబాల మల్లేషంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నికలు ఇంచార్జ్ రెడ్డబోయిన హరి కుమార్ తెలిపారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని వేడుకల మధ్యలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం జనగామ జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో దాసరి యాకయ్య, నీల నరేష్ బాబు, గంగరబోయి జానకిరాములు,పర్శ సురేష్,నారబోయిన గోపాల్,బెజ్జరబోయిన అరవింద్, పిట్టల రాకేష్, చిలువేరుమహేందర్,నీల యాదగిరి, గువ్వల జైహింద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా నూతన అధ్యక్షుడుగా గోళ శోభన్ బాబు

నవతెలంగాణ-దేవరుప్పుల

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బి.ఎం రమేష్ కుమార్ మాదిగ, బొక్కల వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో మండలంలోని కోలుకొండ గ్రామానికి చెందిన గోళ శోభన్ బాబు మాదిగను ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి మాదిగ, జేరిపోతుల విల్సన్ మాదిగ, జున్ను సైనిక్ మాదిగ పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం







నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

నిరుద్యోగ యువతీ యువకులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రైల్వే స్టేషన్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షులు కొన్నె మహేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మన్‌సన్‌పల్లి లింగజీ, నియోజకవర్గ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు ఉడుత రవి యాదవ్, అల్లం ప్రదీప్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగడం లేదని నిరుద్యోగులు, యువతీ యువకులు దశాబ్దాల పాటు ఉద్యమించారని, స్వరాష్ట్రంలో కూడా నిరుద్యోగులకు న్యాయం జరుగడం లేదన్నారు. తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తరువాత నిర్వహించిన పరీక్షలన్నింటిని రద్దు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఇందుకు కేసీఆర్, కేటిఆర్‌లే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంగు రవి, తోట సత్యం, బొంతపల్లి నాగరాజు, పట్టణ యూత్ అధ్యక్షులు మాజిద్, మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, సలేంద్రి శ్రీనివాస్, బండారు శ్రీనివాస్, వేముల మల్లేశం, బిక్షపతి, కిరన్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : గ్రూప్ వన్ పేపర్ లీకేజీ నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను జనగామ సూర్యాపేట ప్రధాన రహదారిపై ఆదివారం దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, నాయకులు మేడ ఎల్లయ్య,బుక్య సజ్జన్,రుద్రోజు పురుషోత్తం,బుక్యయాదన్న,ఉప్పుల ప్రకాష్, అనిల్, శ్రీకాంత్,ఉప్పుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : పేపర్ లీకేజీ పై టీపీసీసీ ఆదేశానుసారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరు నర్సింహులు (శివకుమార్) ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి,లింగాలగణపురం సర్పంచ్ సాదం విజయమనోహర్, ఎంపీటీసీ గుగ్గిల నరసయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బసవగాని అనిల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటకోరు సంపత్, లింగాలగణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు బుట్రెడ్డి రాజ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వంగ ఉప్పలయ్య, బిట్ల నాగభూషణం, కౌడ ఆంజనేయులు, నీలం మోహన్, కొండబోయిన రాజు , ఐలేని అశోక్ రెడ్డి, బెజ్జం ఆంజనేయులు, బిట్ల ఉప్పలయ్య, భగు మహర్షి, పడిదే రాజశేఖర్, దామెర నాగరాజ్, తూటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు కొండబోయిన మహేష్, బత్తిని అశోక్, కత్తుల శ్రీనివాస్ రెడ్డి, జనగాం ఉపేందర్, వేముల వెంకట్ రెడ్డి, కన్నబోయిన శ్రీనివాస్, పసునూరి ఉపేందర్, రాగం నారాయణ, బండ రమేష్,బొజ్జం లక్ష్మణ్ గునిగంటి శేఖర్, ఎర్ర రాజు, పిట్టల రాజు, బింగి కార్తీక్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీకి కారకులైన నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాజీవ్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి చిలువేరి పెంటయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల వల్లనే పేపర్ లీకేజీ అయిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో సీఎం కేసీఆర్, పురపాలక ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు కూటికంటి నరేష్,నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి,నియోజకవర్గ యూత్ కార్యదర్శి కమ్మగాని మహేష్ గౌడ్,బమ్మెర సర్పంచ్ జలగం నాగభూషణం, ఉపసర్పంచ్‌లు బోడ మహేందర్, నూనవత్ హరిలాల్, పాలకుర్తి సొసైటీ డైరెక్టర్ సుగురు శేఖర్,మండల నాయకులు భైరు భార్గవ్, సింగిరెడ్డి సత్తిరెడ్డి, నీరటి చంద్రయ్య, నలమాస రమేష్, చిలువేరు సంపత్, పెండ్లి సంపత్, పెరపు యాదగిరి, సుడిగాల సోమయ్య, జోగు పర్శరాములు, బిక్కోజీ, మాదరాజు యాకయ్య, చెన్నూరి సోమయ్యలతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బయ్యారం : టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహం వద్ద కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఎస్పిఎస్సి నిర్వహిస్తున్న వివిధ పోటీ పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీ ఘటనల పై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే సమగ్ర విచారణ జరిపి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్, ఎంపీటీసీ భూక్యా లక్ష్మి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, మండల మహిళా ప్రధాన కార్యదర్శి మండ రేణుక, సర్పంచ్ కారం బాస్కర్, కొప్పూరి దామోదర్ రెడ్డి, సొసైటి డైరెక్టర్ కేతమల్లు, కిసాన్ మండల అధ్యక్షులు లింగయ్య, నాయకులు రామూర్తి, కోడి శ్రీనివాస్, యాదగిరి, కిషన్, రమేష్, వెంకన్న, రామకోటి, వెంకటేశ్వర్లు, సామ్య నాయక్, బి. శ్రీనివాస్, బి. వీరన్న, లూనావత్ బాలాజీ, విగ్నేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మాజీ టీపీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, టౌన్ ప్రేసిడెంట్ కోడూరి మహాత్మా చారి ఆధ్వర్యంలో, బచ్చన్నపేట మండల కేంద్రంలో లీకేజీల వల్ల నష్టపోయిన నిరుద్యోగుల భవిత గురించి ధర్నా, రాస్తారోకో నిర్వహిస్తూ ఉండగా అక్రమంగా పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు, పిన్నింటి నారాయణ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి,జిల్లా ఓబీసీ సెల్ వైస్ ఛైర్మన్ చేరుకూరి శ్రీనివాస్, మండల ప్రచార కార్యదర్శి జంగిలి స్వామిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో,మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లా మహేందర్, మండల కార్యదర్శులు అరుకల శ్రీనివాస్,అవధూత శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,పందిపెళ్లి నర్సిరెడ్డి, మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కవ్వం రాజు రెడ్డి, మాజీ ఎంపీటీసీ బుర్ర బలమని, రాజేష్ కన్నా, నక్కొని గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బోడ బట్ల ఐలయ్య చిలుక ప్రవీణ్, వలబోజు భాస్కరా చారి, పందిపెళ్లి ఏళ్ల రెడ్డి, నర్మెట్ట అంజి గౌడ్, ఉదయ్ గౌడ్, సహాయ కార్యదర్శి నీల మల్లేష్, గొర్ల అబ్బులు, అశం, లింగంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నబోయిన సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : నిరుద్యోగుల జీవితాలతో సర్కారు చెలగాటం ఆడుతోందని మాజీ పీసీసీ సభ్యులు గంగారపు అమత రావు ధ్వజమెత్తారు. టీఎస్పీఎస్ పేపర్ లీకు విషయమై, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ కార్యదర్శి చేపూరి వినోద్, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సింగాపురం వెంకటయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నలిమేలా ఏలీయా, జీడీ రాంచందర్, మేకల మల్లేశం, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వసంత్, మండల ప్రధాన కార్యదర్శి సింగాపురం నాగయ్య, కోరుకుప్పుల మహేందర్, గట్టు కోఠి, నక్క పాపయ్య, షేక్ జానీ బాబా , రియాజ్ అలీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రూప్ వన్ కానిస్టేబుల్ ఇంటర్ విద్యార్థుల ప్రశ్నాపత్రాలు లీకేజీల నిరసిస్తూ ఈ ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సోమ నరసయ్య పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధారావత్ రాజేష్ నాయక్ అధ్యక్షుడు రాహుల్ నాయక్ ఎస్సీసెల్ అధ్యక్షుడు బిక్షపతి పట్టణ అధ్యక్షుడు రవీందర్ యూత్ అధ్యక్షులు మనోహర్ కాంగ్రెస్ నాయకులు







వంశీ రమేష్ శ్రీనివాస్ వెంకన్న బిక్షం ఉప్పలయ్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గార్ల : పేపర్ లీకేజి కేసును సిబిఐకి అప్పగించి పూర్తిగా దర్యాప్తు చేపట్టాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, ఇల్లందు నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ నాయకురాలు గుండె బోయిన నాగమణిలు డిమాండ్ చేశారు. టిపిసిసి అధ్యక్షులు ఎ.రేవంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జె.భారత్ చంద్రారెడ్డిల పిలుపు మేరకు గ్రూప్ -1, ఎఈ పరీక్షల పేపరు లీకేజీ వ్యవహారంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆదివారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోలో నాయకులు వశ్య, కోటేశ్వర రావు, నవీన్,శేఖర్, చిన్న నాగయ్య,బిచ్య ఉన్నారు.

నెల్లికుదురు : మండల కేంద్రంలోని కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, నైనాల ఎంపిటిసి పెరుమండ్ల గుట్టయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ నెల్లికుదురు, బాలాజీ నాయక్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు పూర్ణచందర్, అధికార ప్రతినిధి మౌనేందర్, సట్ల యకయ్య, కిషన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి : ఐఎఫ్‌టీయూ



నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టడం కోసం సంఘటిత, అసంఘటిత రంగ కార్మిక వర్గాన్ని సంఘటిత పరుస్తూ అఖిల భారత స్థాయిలో పోరాడాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య స్మారకభవన్‌లో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రథమ మహాసభ జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ అధ్యక్షతన జరిగింది. సభకు ముందు మహబూబాబాద్ పట్టణంలో కార్మికులు, అరుణోదయ డప్పు చప్పుళ్ళు, మహిళల కోలాటం, ఆటపాటలతో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ దేశంలో ప్రజల జీవనం అస్తవ్యస్తం కావడానికి, కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడానికి మోడీ పూనుకుంటున్నాడని ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించలేని మోడీ,ప్రజా సంపదను దోచుకుంటూ, బడా కార్పోరేట్ సంస్థలకు, దోపిడీ వర్గాలకు దోచిపెడుతున్నదని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ,లాభాల్లో ఉన్న వాటన్నింటిని అమ్మి వేస్తున్న పరిస్థితిని తీవ్రతరం చేస్తున్నాడని అన్నారు.కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు.సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న మోడీ,కేసిఆర్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించడం జరుగుతుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి,కార్మికులకు ఎలాంటి చట్టబద్ధ హక్కులు లేకుండా చేసి వారి స్వేచ్ఛను హరించివేయడమే మోడీ ప్రభుత్వ విధానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి హలవత్ లింగ్యా, ఎం.డీ.జబ్బార్,మాచర్ల వెంకన్న, ఎస్. మురళి, పి.చంద్రమౌళి,ఎస్.డీ. నిజామొద్దిన్, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ పాపయ్య, గండెల పూనేష్, పీడీఎస్‌యు బానోత్ దేవేందర్,చిట్టిమల్ల అశోక్, నాయిని వీరన్న, సజ్జనపు సరస్వతి, కొలిపాక ఐలయ్య, ఎం.డీ.కవిత, ఎస్‌కె.మైరూనిస, ఎండీ.యాకుబ్, బుక్యా కల్పన,గంజి మునితారెడ్డి, మాలోత్ ప్రియాంక, కుక్కముడి అనిత, బానోత్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ-నర్మెట్ట

శ్రీ సత్య సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఆదివారం నర్మెట్ట మండలంలోని మచ్చు పహాడ్ గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో స్త్రీ, శిశువు విభాగం మధుమేహం, చర్మసంభందిత, దంత, చెవి, ముక్కు, గొంతు, కంటి పరీక్ష,హెూమియో వైద్యము,చాతీ వైద్యము,క్యాన్సర్ ఎముకల, కీళ వైద్యము, మూత్ర సంబంధ వ్యాధులు రోగ నిర్ధారణ, పరిశోధన, పరీక్షలు,నాడీ వైద్యము, గోధే ఆయుర్వేదము, గుండె వైద్యము ప్రత్యేక వైద్యులతో 1500 పైగా ప్రజలకు వైద్యం అందిచారు. కంటి ఆరేషన్లు హైదరాబాదులోని అసుపత్రిలో చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ముఖ్యలు పట్టాభి, దీపక్ రామ్ గ్రామ సర్పంచ్ శివరజు, యువజన సంఘాలు పాల్గొన్నారు.






తెలుగు ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ఆశీస్సులతో ఆదివారం త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్‌ను హన్మకొండలో హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఓడితల సతీష్ కుమార్ ఆవిష్కరించారు. ఎల్కతుర్తి అధ్యక్షుడు సదానిరంజన్ సిద్ధాంతి, త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షుడు నారాయణ సింగ్, రేవతి, స్ రాకేష్, సుమన్, కళ్యాణి, వెంకట్, కల్పనక్షేత్రజ్ఞ, లక్ష్మి, లింగమూర్తి, కావ్య, రేణుక, కీర్తన సింగ్, ఎల్కతుర్తి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీల పట్ల ద్రోహం చరిత్రలో మరువలేనిది

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్

నవతెలంగాణ-ఆత్మకూర్

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టకుండా ఎస్సీలను మోసం చేసిన బీజేపిని చరిత్రలో మరువలేరని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బురి సతీష్ అన్నారు. చతీస్ గడ్ దండకారణ్యం నుండి ప్రారంభమైన మాదిగల సంగ్రామ పాదయాత్ర ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రానికి చేరుకొని హన్మకొండకు బయలుదేరింది. మండల కేంద్రంలో సతీష్ మాదిగ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చిన బీజేపీ 9ఏళ్ల గడిచినా హామీని నెరవేర్చకుండా మోసం చేస్తుందన్నారు. ఏప్రిల్ 4న హైదరాబాద్ దిగ్బంధానికి తరలిరావాలని కోరారు. మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 27, 28 జరుగు చలోఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాదయాత్ర బందం ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా కన్వీనర్ పుల్లూరు కరుణాకర్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మాదిగ ముక్కెర ముఖేష్ మాదిగ,మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ములుగు జిల్లా కన్వీనర్ వాసంపల్లి చైతన్య మాదిగ,ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకులు గుగ్గిల సురేష్ మాదిగ ఎంఆర్పిఎస్ ములుగు జిల్లా నాయకులు వాసంపల్లి నర్సింగరావు మాదిగ ఎమ్మార్పీఎస్ వాసం పెళ్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-పరకాల

అకాల వర్షాలతో నియోజకవర్గ పట్టణ, మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదివారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రైతులను కోరారు. అకాల వర్షాలతో ఈదురు గాలులు, వడగళ్ల వానలు రాబోయే మూడు రోజుల్లో భారీ వర్షాలు పడనున్న దష్ట్యా పంటలు పండించే మొక్కజొన్న, మిర్చి, కూరగాయ పంటలు, పుచ్చ తోట, మామిడి తోట రైతులు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అకాల వర్షాలు, వడగళ్ల వానలతో తీవ్రంగా నష్టపోయిన పంటలను గుర్తించి నష్టాన్ని నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సైతం అధికారులతో మమేకమై నష్టపోయిన రైతుల పంటలను అంచనా వేయాలని తెలిపారు.

కూలిన స్లాబ్ పెచ్చులు

శనివారం సాయంత్రం అకాల వర్షంతో మండలంలోని అలియాబాద్ గ్రామంలో ఉప సర్పంచ్ శ్రీనివాసరావు స్లాబ్ ఇల్లు పెచ్చులూడి నేలమట్టమైన సంఘటన చోటు చేసుకోవడంతో ఆదివారం స్థానిక సర్పంచ్ చాతరాశి రమాదేవి సుధాకర్ రావు బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు సనత్ పటేల్ లు సందర్శించి జరిగిన నష్టాన్ని ప్రభుత్వ దష్టికి తీసుకెళ్లి డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు వచ్చేలా సహకరిస్తామని మాట ఇచ్చారు. అనంతరం స్థానిక ఉపసర్పంచ్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

అకాల వర్షాలు కురుస్తుండడంతో స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అకాల వర్షాలతో జలుబు ,జ్వరం ,దగ్గు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. అలాంటి వారు వెంటనే స్థానిక ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవాలని అన్నారు. ప్రజలు రోజురోజుకీ కరోనా కేసులు పెరుగుతున్నాయని మాస్కులు ధరించాలన్నారు. వర్షం కురిసే సమయాల్లో ప్రజలు బయటికి రావద్దని, అత్యంత అవసరం అనుకుంటేనే హెల్మెట్లు, రెయిన్ కోట్లు, గొడుగులు ధరించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

రైతులను ఆదుకోవాలి : బీజేపీ

ములుగు : అకాల వర్షం, వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, కేంద్రం వైపు చూడకుంబా సకాలంలో రైతులకు ఆర్థిక తోడ్పాటు అందించాలని బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా జవహర్ లాల్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని నర్సాపూర్, కేశవాపూర్ పాపయ్యపల్లి, సింగరకొండపల్లి, తిమ్మాపూర్ గ్రామాల పరిధిలో అకాల వర్షాలతో నష్టపోయిన మిర్చి మొక్కజొన్న పంటలను బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. కేంద్రం రైతులను ఆదుకునేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేస్తుందని, కేంద్రం బీమా కోసం నిధులు కేటాయించి ఇస్తోందని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తాను ఇవ్వాల్సిన వాటా ఇవ్వకపోవడం వల్ల పంట నష్టం వాటిల్లినప్పుడు బాధిత రైతులకు ఆ బీమా అందడం లేదన్నారు. పైపెచ్చు బీమా పథకంలో రైతులను భాగస్వాములను చేయడానికి తగు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం భూసార పరీక్షలు చేయడం లేదని, ఏ పంట ఎప్పుడు వేయాలో కూడా రైతులకు సమాచారాన్ని ఇవ్వడం లేదని విమర్శించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు కూడా సరైన మోతాదులో లేరని, రైతులకు భరోసా కల్పించాల్సిన అధికారులు వారిని మోసం చేసేలా వ్యవహరించడం దారుణమని దుయ్యబట్టారు. పంట రుణాల విషయంలో రాష్ట్రం తన వాటా కట్టకపోవడం వల్ల చాలా మంది రైతులు నష్టపోయారని అన్నారు. ఇలా అన్ని విషయాల్లోనూ రాష్ట్రం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. జిల్లా కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, గంగవేని పైడి, పల్లె వేని బుచ్చయ్య, తుమ్మ పాణి, సిరంగి పాపన్న, గంగవేని బుచ్చయ్య, బంటు మొగిలి, తొగరి కష్ణ, కుమార్, పెరుక కుమారస్వామి, నరేష్ ,రాజు, సురేష్, తంగళ్ళపల్లి శ్రీధర్, గువ్వ సాంబయ్య తదితరులు ఉన్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి : బండి పర్వతాలు

హనుమకొండ : శనివారం రాత్రి కురిసిన అకాల, వడగండ్ల వర్షాల వల్ల తీవ్ర నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా ఉపాధ్యక్షులు, ముల్కలగూడెమ్ సర్పంచ్ బండి పర్వతాలు డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ జిల్లాలోని పలు గ్రామాల్లో తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) మండల కమిటీ ఆద్యర్యమ్లో మండలమ్ లో అకాల వర్షాల వల్ల నష్ట పోయిన మొక్కజొన్న, వరి, మామిడి, కూరగాయల పంటపోలాలను సందర్శించి పర్వతాలు మాటాడారు. జిల్లా వ్యాప్తంగా వందలాది ఎకరాల్లో మొక్కజొన్న, వరి, మామిడి, కూరగాయల పంటలు తీవ్రంగ దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే వచ్చే ఎన్నికలలో ప్రభుత్వాలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. తెలంగాణ రైతు సంఘం మండల అద్యక్షకార్యదర్శులు మడిగే నాగరాజు, మోకిరి మోహన్ రావు, జిల్లా కమిటీ సభ్యులు కె. నారాయణ రెడ్డి, మండల నాయకులు సల్లరవీందర్, ముత్తినేని రాజు, గుండెకారి శ్రీనాద్, నర్సయ్య, రైతులు నకాటి మొహన్ రావు, కిషన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

నల్ల కుబేర్లకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం కాపు కాస్తోంది

సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-గోవిందరావుపేట

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే నల్లధనాన్ని కక్కించి పేద ప్రజల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్న కేంద్ర బిజెపి ప్రభుత్వం నేడు అదే నల్ల కుబేర్లకు కొమ్ముకాస్తోందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం మండలంలోని పస్రా గ్రామంలో కేంద్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహిస్తున్న జన చైతన్య యాత్ర జిల్లా కమిటీ సభ్యులు బి రెడ్డి సాంబశివ అధ్యక్షతన ఏర్పాటుచేసిన బహిరంగ సభలో వీరభద్రం మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసిందన్నారు. ప్రత్యేక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని గత తొమ్మిది సంవత్సరాలుగా కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారని అన్నారు. యువతను పెడదోవ పట్టించారని అన్నారు. 80 లక్షల కోట్ల రూపాయలు పన్నులు చెల్లించకుండా ఇతర దేశాల్లో దాచుకున్న వారికి బిజెపి ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. స్విస్ బ్యాంకుల్లో దాచిన నల్లధనాన్ని కట్టిస్తామని చెప్పి ఒక్కొక్క ప్రజానీకం అకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తా



మని హడావుడిగా అట్టహాసంగా జరిగిన ఖాతాలు ఓపెన్ చేయించి రూపాయి కూడా నల్లధనాన్ని తీసుకురాలేదన్నారు. అనాలోచిత నోట్ల రద్దు నిర్ణయాన్ని తీసుకొని ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేసిందని అన్నారు. రైతాంగం పాదాయాన్ని డబుల్ త్రిబుల్ చేస్తామంటూ దొంగ చాటుగా నల్ల చట్టాలను తెచ్చి రైతుల ఉసురు పోసుకుందన్నారు. లక్షలాది మంది రైతులు 13 నెలల పాటు ఢిల్లీ నగర వీధులలో ఎముకలు కొరికే చలిలో వర్షంలో తడుస్తూ 700 మంది రైతులు చనిపోయిన వెనక్కి తగ్గకుండా చేసిన పోరాటానికి మోడీ తల వగ్గ క తప్పలేదని అన్నారు. తెచ్చిన మూడు నల్ల చట్టాలను వాపస్ తీసుకుంటున్నట్టుగా ప్రకటించి తల దించుకున్నారని అన్నారు. 2022 వరకు ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇల్లు కట్టించి ఇస్తామని దేశవ్యాప్తంగా బుల్లెట్ రైలు పరిగెత్తిస్తామని చెప్పి నేడు మోసగించిందన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచారని, లౌకిక ప్రజాస్వామ్యం లేదంటూ నిర్బంధ చట్టాలను తెచ్చి విద్యార్థి సంఘాల యువకులను రాజ ద్రోహం కేసుల్లో ఇరికిస్తోందన్నారు. స్వచ్ఛంద సేవ రాజ్యాంగ సంస్థలైన సిబిఐ, ఈడి లను విచక్షణ రహితంగా విని యోగించుకుంటూ ప్రతిపక్షాలపై దాడులు చేస్తూ విచారణలు అరెస్టుల పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో మతోన్మాద బిజెపిని ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ పార్టీతో జతకట్టడం జరిగిందని అన్నారు. ఒకప్పుడు కేంద్రానికి వత్తాసు పలికిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు మనతో కలిసి పోరాడేందుకు రావడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు ,ఇళ్ల స్థలాల కోసం, పోడు భూముల పట్టాల కోసం రాష్ట్రంపై కూడా పోరాటం ఆగదని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి కెసిఆర్ ఇల్లు ఇళ్ల స్థలాల కొరకై మంత్రివర్గ ఉప సంఘం వేయగా కేటీఆర్ అధ్యక్షులుగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో కోటి కుటుంబాలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ములుగు జిల్లాలో ఇల్లు ఇళ్ల స్థలాల విషయంలో ఎమ్మెల్యే సీతక్క పేద ప్రజల తరుపున కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

వడగండ్ల వానతో అన్నదాత కంట కన్నీరే...

వరి ,మొక్కజొన్న ,మామిడి పంటలకు తీవ్ర నష్టం

నవతెలంగాణ - హనుమకొండ

దేశానికి అన్నం పెట్టే రైతన్న రోజురోజుకీ తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్నాడు ఒకవైపు పండిన పంటలకు సరి అయిన మద్దతు లేక మరోవైపు పెరిగిపోతున్న ఎరువుల ధరలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న సమయంలో ఆదివారం రాత్రి ఊహించని వడగళ్ళ వానతో తీవ్ర నష్టాల్లో కూరుకు పోతున్నారు. ఇప్పుడిప్పుడే పంట చేతికి వస్తున్న సమయం పోట్టకు వచ్చిన వరి, చేతికొచ్చిన మొక్కజొన్న, మామిడి తోటలు వడగళ్ల వానతో దెబ్బతిన్నాయి. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రంగంలోకి దిగి జాతీయ విపత్తుగా ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.

అన్నదాతలను ఆదుకోవాలి

: సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి

ఆదివారం రాత్రి కురిసిన వడగళ్ల వానకు జిల్లా వ్యాప్తంగా రైతులందరూ తీవ్రంగా నష్టపోయారు. నష్టపోయిన రైతులందరికీ, వరి, మొక్కజొన్న రైతులకు ఎకరానికి రూ.25000, వాణిజ్య పంటలు నష్టపోయిన వారందరికీ ఎకరానికి రూ.50,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అధికార బృందంతో నష్టపరిహారాన్ని అంచనా వేసే విధంగా చర్యలు చేపట్టి రైతుల్ని ఆదుకోవాలి.లేదంటే భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందిస్తాం

జాతీయ విపత్తుగా ప్రకటించాలి : సీపీఐ

చేతికొచ్చిన వరి, మొక్కజొన్న, మామిడి, పంటలు నేలపాలయ్యాయి. సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం ఖిలా వరంగల్ లో రైతుల పంటలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగి జాతీయ విపత్తుగా ప్రకటించాలని, లేనిపక్షంలో ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తామని సీపీఐ నాయకులు అన్నారు.

భారీగా పంటల నష్టం

సుబేదారి : వడగండ్ల వానతో భారీగా పంటల నష్టం వాటిల్లిందని హనుమకొండ ఏడీఏ దామోదర్ రెడ్డి తెలిపారు.శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కురిసిన అకాల వడగండ్ల వాన వలన వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక సమాచారం నవ తెలంగాణకు అందించారు.

వందల ఎకరాల్లో పంట నష్టం

వేలేరు : మండలంలో గత రెండురోజులుగా కురుస్తున్న ఈదురుగాలులతో కూడిన అకాల వర్షంతో వందల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. శనివారం రాత్రి కురిసిన ఈదురుగాలుల వర్షం వల్ల దాదాపు మండలంలో 250 కి పైగా ఎకరాలలో వరి, 100 ఎకరాలకు పైగా మొక్కజొన్న చేన్లు , 25 ఎకరాలకు పైగా మిర్చి తో పాటు , టమాటో తోటలు ఏర్లతోపాటు నేలకొరిగి, మామిడి తోటలలో కాయలు నేల రాలాయని రైతులు తెలిపారు. రైతులకు పంటనష్టం ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో 8744 ఎకరాలలో వరి , 3276 ఎకరాలలో మక్కజొన్న, 9 ఎకరాలలో మిర్చి సాగవుతున్నట్లు వ్యవసాయ అదికారి తెలిపారు. పంటనష్టంపై వ్యవసాయ అధికారిని వివరణ కోరగా ఇంకా సర్వే చేయలేదని, 100 ఎకరాల మక్కజొన్న 250 ఎకరాల వరికి నష్టం జరిగినట్లు అంచనా వేయడం జరిగిందని తెలిపారు. సర్వే చేయనున్నట్లు తెలిపారు .

పంట నేలపాలవుతుంది : కూన ఎల్లయ్య, వేలేరు

శనివారం రాత్రి కురిసిన ఈదురుగాలుల వర్షం వల్ల తాను సాగు చేస్తున్న ఒక ఎకరం మొక్కజొన్న పీచుదశలో వేర్లతోపాటు నేలకొరిగింది, అలాగే ఎకరం మిర్చి, ఒకఎకరం 10 గుంటల వరి పనికిరాకుండా పోయింది. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

జీపీ కార్యాలయం బురదమయం

వేలేరు : గత రెండురోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి మండలం లోని శిధిలావస్థలో ఉన్న కన్నారం గ్రామపంచాయతి కార్యాలయ పరిసరాలు బురదమయమై కార్యాలయంలోకి నీరు వచ్చిన పరిస్థితి ఉంది. గ్రామపంచాయతి కార్యాలయ భవనాన్ని నూతనంగా నిర్మించేవిధంగా ప్రజాప్రతినిదులు, అదికారులు కృషి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గ్రామ పంచయతీ సిబ్బంది నీరు కార్యాలయం నుండి ఎత్తిపోస్తున్న పరిస్థితి నెలకొంది.

దామెర: దామెర మండలంలో రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి మండలంలోని ఒగ్లాపూర్, దామెర, ఊరుగొండ, సీతారాంపురం , వెంకటాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో మొక్కజొన్న, కర్బూజా, పుచ్చ ఇతర కూరగాయ పంటలు నేలబారి తీరని అపార నష్టం వాటిల్లింది. మండలంలోని కొన్ని గ్రామాలలోని ఇండ్ల పై గల రేకులు గాలికి లేచిపోయాయి. ఎంపీపీ కాగితాల శంకర్ ఇతర ప్రజాప్రతినిధులు మండలంలోని కొన్ని గ్రామాలలోని రైతుల మొక్కజొన్న పొలాలను సందర్శించారు. దామెరలో సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి పడిపోయిన మొక్కజొన్న ఇతర పంటలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరియూరాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.

కమలాపూర్: అకాల వర్షాల చేత మొక్కజొన్న మిర్చి పంటలు నేలకొరిగాయి. శనివారం రాత్రి మండల వ్యాప్తంగా భారీ వర్షం కురవడంతో మొక్కజొన్న పంట నేలకొరకడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండల వ్యాప్తంగా మొక్కజొన్న పంట 254 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్టు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు.పంటకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

చెన్నారావుపేట : వాతావరణ పీడన మార్పులతో మండల కేంద్రంలోని శనివారం సాయంత్రం అకాల వడగండ్ల వాన కురిసింది. దీంతో మిర్చి మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. చెన్నారావుపేట, ఖాదర్ పేట, జల్లి, ఎల్లాయిగూడెం, కోనాపురం, ఉప్పరపల్లి, లింగాపురం, అమీనాబాద్, బాబు నగర్ తండాల తో పాటు వివిధ గ్రామాల్లో చేతికి అందిన మిర్చి మొక్కజొన్న పంటలు పూర్తిగా నే లమట్టమయ్యాయి. ఆయా గ్రామాల్లో కల్లాలో ఆరబోసిన ఎండుమిర్చి వర్షం తడిసి ముద్దాయి లక్షల రూపాయల అప్పులు తెచ్చి పంటలకు పెట్టుబడి పెట్టుకోగా అకాల వర్షంతో రైతులు పంటలు తీవ్రంగా నష్ట పోయారు. సుమారు నాలుగు గంటల పాటు కురిసిన అకాల వర్షానికి పెద్దపెద్ద వక్షాలు విరిగి నీలమట్టమయ్యాయి. రహదారులు మురికి కాలువలు పొంగిపొర్లడంతో 53, 61 శాతం అపార నష్టం వాటిల్లింది.

ఆదుకోవాలి: కాంగ్రెస్

అకాలంగా కురిసిన వర్షం కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ కోరారు. నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మందయాకయ్య ఆధ్వర్యంలో పంటలను పరిశీలించారు. తడిసిన మిర్చి ,మొక్కజొన్న పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన పంటలను సర్వే చేయించి ఎకరానికి 50వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించి అన్నదాతలను ఆదుకోవాలని అన్నారు. నేల వాలిన మొక్కజొన్న తడిసి రంగు మారిన మిర్చి పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు.

ఎల్కతుర్తి : మండలంలోని చింతలపల్లి గ్రామంలో అర్ధరాత్రి కురిసిన వడగళ్ల వర్షానికి పోగాకు పంటలు, మొక్కొజోన్న పంటలు, మామిడి తోటలు, వడగళ్ల వానకు దెబ్బతిన్నారు. నష్టపోయిన రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి అని వేడుకుంటున్నారు. మండలంలోని దామర, చింతలపల్లి, గోపాల్పూర్, పలు గ్రామాల్లో సుమారు 1000 ఎకరాలకు పైగా పంటలు నష్టపోయి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. ఉన్నతాధికారులతో సర్వే చేయించి, ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నష్టపోయిన పంటలను పలు పార్టీల నాయకులు పరిశీలించి ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ఆదుకోవాలి : తెలంగాణ రైతు సంఘం

ఐనవోలు : శనివారం రాత్రి కురిసిన అకాల, వడగండ్ల వర్షాల వల్ల తీవ్ర నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా ఉపాధ్యక్షులు బండి పర్వతాలు డిమాండ్ చేశారు. ఆదివారం ఐనవోలు మండలం లోని పలు గ్రామాల్లో తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) మండల కమిటీ ఆధ్యర్యమ్లో మండలం లో అకాల వర్షాల వల్ల నష్ట పోయిన మొక్కజొన్న, వరి, మామిడి, కూరగాయల పంటపోలాలను సందర్శించారు. జిల్లా వ్యాప్తంగా వందలాది ఎకరాల్లో మొక్కజొన్న, వరి, మామిడి, కూరగాయల పంటలు తీవ్రంగ దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు పాట నష్టపరిహారం అందిచాలని డిమాండ్ చేశారు. లేదంటే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. తెలంగాణ రైతు సంఘం మండల అద్యక్షకార్యదర్శులు మడిగే నాగరాజు, మోకిరి మోహన్ రావు, జిల్లా కమిటీ సభ్యులు కె. నారాయణ రెడ్డి, మండల నాయకులు సల్లరవీందర్, తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట : శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి కాజీపేట మండల పరిధిలో పంట నష్టం అధికంగా జరిగింది. కాజీపేట మండల వ్యవసాయ శాఖ అధికారి తెలిపిన పూర్తి వివరాల మేరకు అకాల వర్షం కారణంగా కాజీపేట మండల పరిధిలోని బట్టుపల్లి కడిపికొండ కాజీపేట కొత్తపల్లి శాయంపేట సోమిడి మడికొండ అమ్మవారిపేట రాంపూర్ తరాలపల్లి గ్రామాలలో మొక్కజొన్న 300 ఎకరాలు, పాడి 500 ఎకరాలు నష్టం వాటిల్లినట్టు తెలిపారు. దీంతోపాటుగా పలు ప్రాంతాలలో పండ్లతోటలు పూత కాయలు నేలపాలయ్యాయి..అకాల వర్షాలతో కాజీపేట పరిదిలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. బాపుజీనగర్,జూబ్లీ మార్కెట్,డీజిల్ కాలనీ, మడికొండ ఎస్సి కాలనీ, కడిపికొండ, సొమిడి పలు ప్రాంతాలలో నీరు నిలిచి ప్రజలు ఇబ్బంది పడ్డారు.

భారీ వడగండ్ల వర్షానికి రైతాంగం విలవిల

నవతెలంగాణ-ఆత్మకూర్



ఈదురు గాలులతో కూడిన భారీ వడగండ్ల వర్షంకు వందలాది ఎకరాలలో మొక్కజొన్న, టమాటా,బొప్పాయి, మిరప,పుచ్చకాయ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆత్మకూరు మండలాలలో శనివారం సాయంత్రం నుండి ఆదివారం ఉదయం వరకు కురిసిన బారి వడగళ్ల వర్షం దెబ్బకు తిన్న పంటలను చుసిన రైతులు దిక్కు తోచని స్థితిలో పంట చేనులోనే కన్నీటి పరవంతమై విలవిలలాడుతున్నారు. ఆత్మకూరు మండలంలోని నాగయ్యపల్లి, పెద్దాపురం,అక్కంపేట,చౌళ్లపల్లి,బొత్తలపల్లి,లింగమడుగు పల్లి,ఆత్మకూరు, కటాక్షపూర్, హౌస్ బూజుర్గ్ నీరుకుల్ల గ్రామలలో వందలాది ఎకరాల మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. సాగు చేసిన రైతులకు అపార నష్టం వాటిల్లిందని పలు గ్రామాల రైతులు గుండాల వీరన్న,పోగుల బీష్మ రెడ్డి,ముద్దం కష్ణ,రవికుమార్, నీలం రాజు,ఉడుత రాజేందర్,బయ్యా తిరుపతి ఆవేదన వ్యక్తం చేసారు. పెట్టిన పెట్టుబడులు భారీగా నష్టపోవడంతో తమను ఆదుకునేవారు ఎవరంటూ మనోవేదనకు గురవుతున్నారు. గత సంవత్సరం అకాల వర్షాలకు దెబ్బతిన్న వర్షాలకు అధికారులు,ప్రజా ప్రతినిదులు పంటలను పరిశీలించారు. వ్యవసాయ అధికారులు సర్వేలు చేసారు తప్ప చిల్లి గవ్వ సహాయం అందించిన వారు లేరంటూ రైతులు లబోదిబోమంటూ తలలు పట్టుకుంటున్నారు. అధిక డిమాండ్ ఉందని కొండంత ఆశతో పచ్చి మిర్చి పంట సాగు చేస్తే కోసే సమయానికే అకాల వర్షంతో కూడిన బారి వడగళ్ల వాన దెబ్బకు వరదలో కొట్టుకు పోయాయని అంటున్నారు. గతంలో అప్పులు చేసి పెట్టుబడులు పెడితే నష్టం వాటిల్లింది ఈసారి వాతావరం అనుకూలంగా ఉంది పంటలు కూడా పూత కతతో రావడం వాళ్ళ దిగుబడి వస్తుందని ఆశతో ఎదురు చూస్తున్న రైతులకు వడగళ్ల వాన రూపంలో రైతులను నట్టేట ముంచింది. కీరాదోస,పుచ్చకాయ,టమాటా,బొప్పాయి పంటలు కూడా భారీగా దెబ్బతిన్నాయి.

ఎకరాకు రూ.50వేలు నష్ట పరిహారం చెల్లిచాలి

-జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కమలాపురం రమేష్

అకాల వర్షంకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే ఎకరానికి యాభై వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలి. మండలంలోని పలుగ్రామామలలో దెబ్బతిన్న పంటలను పరిశీలించాం. మండలంలో వందలాది ఎకరాల మక్కజొన్న,కీరా,మిరప,బొప్పాయి,తోపాటు కూరగాయ పంటలు దెబ్బతిన్నాయి. గత సంవత్సరం కూడా అకాల వర్షంకు నష్ట పోయిన రైతాంగంకు నేటివరకు చిల్లి గవ్వ ఇవ్వలేదు. నష్ట పోయిన రైతులకు ఉచిత విత్తనాలు,ఎరువులు అందచేసి రైతులను ఆదుకోవాలి. లేదంటే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తాం.

అధైర్యపడొద్దు అండగా ఉంటాం

రాష్ట్ర సర్పంచ్ ఫోరం నాయకులు పర్వతగిరి రాజు

వడగళ్ల వానకు పంటలు దెబ్బతిన్న రైతులు ఎవరు అధైర్య పడొద్దని మీకు అండగా మేము ఉంటామని రాష్ట్ర సర్పంచ్ ఫోరం నాయకులు పర్వతగిరి రాజు అన్నారు. మండలాల్లో దెబ్బతిన్న పంటలను రైతులతో కలిసి పరిశీలించి వారిని ఓదార్చారు. మీకు న్యాయం జరిగే వరకు రైతుల పక్షాన పోరాటం చేసి నష్ట పరిహారం అందేవిదంగా చూస్తానని భరోసా ఇచ్చారు.



సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి : కాంగ్రెస్

నవతెలంగాణ - శాయంపేట

టీఎస్పీఎస్సీలో జరిగిన పేపర్ లీకేజీ పై ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నియామకాల కోసం నిరుద్యోగులు గత తొమ్మిది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారని అన్నారు. ఎన్నికలలో లబ్ది పొందడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు ప్రకటించగా, ఎంతో మంది నిరుద్యోగులు నిద్రాహారాలు మాని ఎన్నో డబ్బులు వెచ్చించి కోచింగ్ లు తీసుకొని పరీక్షలకు సిద్ధం అయ్యారన్నారు. ప్రభుత్వ అసమర్థత వల్ల పేపరు లీకేజీ అయి పరీక్ష రద్దు చేసే పరిస్థితి ఏర్పడడం దురదష్టకరమన్నారు. పేపరు లీకేజ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావతం చూడాలని, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని అన్నారు. టీఎస్ పీఎస్సీ చైర్మన్ ను భర్తరఫ్ చేయాలని, పేపర్ లీకేజీ పై నైతిక బాధ్యత వహిస్తూ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, ఎండి. వలిహైదర్, మామిడిపల్లి సాంబయ్య, రమేష్, రాజ్ కుమార్, రవిపాల్, రాజు, రాజిరెడ్డి, రజనీకాంత్, జగన్, చిరంజీవి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

నడికూడ: టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీక్‌లో మంత్రి వర్గం నుండి కేటీఆర్ ని బర్తరఫ్ చేయాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని నడికూడ మండల కేంద్రంలో కెసిఆర్, కేటిఆర్ దిష్టి బొమ్మలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విద్యార్థుల పక్షాన ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు. మండల ప్రధాకార్యదర్శి మలహల్ రావు, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం శ్రీలత-మల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి నవీన్, మండల మహిళా అధ్యక్షురాలు భోగం కమల, నడికూడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం కుమారస్వామి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : పేపర్ లీక్ ఘటనను నిరసిస్తు ఐనవోలు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ ను దహనం చేయడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండీ రఫి, మండల పార్టీ అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గ్యాదరి భాస్కర్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇలందుల ఎలీషా, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రహీం పాషా, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బరిగేల స్వామి, గ్రామ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కట్యూరి బాబు గ్రామ పార్టీ అధ్యక్షులు ఇల్లందుల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

పరకాల : స్థానిక బస్టాండ్ పేపర్ లీక్ ఘటనను నిరసిస్తూ కేసీఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కటుకూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు ధర్నాను అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. నడికూడ మండల అధ్యక్షులు దేవేందర్ గౌడ్, వార్డు కౌన్సిలర్ పంచగిరి జయమ్మ ,నాయకులు కొయ్యడ శ్రీనివాస్ ,రూపా చందర్, చంద్రమౌళి, తదితరులు ఉన్నారు.

ఎల్కతుర్తి : టీఎస్పీఎస్సి పేపర్ లీక్ వ్యవహారంలో కేటీఆర్ రాజీనామా చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, మాజీ ఎంపీసిరిసిల్ల. రాజయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుఖినే సంతాజి ఆధ్వర్యంలో, బస్టాండ్ కూడలి వద్ద ధర్నా నిర్వహించారు. ఇలాంటి ఘటనలు ఇంకోసారి జరిగితే ఊరుకోమని హెచ్చరించారు. బావుపేట ఎంపిటిసిఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, బావుపేట సర్పంచ్ దాట్ల రాముడు, దామెర సర్పంచ్. రవీందర్ రెడ్డి , సిద్దిపేట జిల్లా యుత్ ప్రధాన కార్యదర్శిమండ సుమన్ గౌడ్, సీనియర్ నాయకులు శనిగరం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండ(ఆత్మకూర్) : బిఆర్ఎస్ ప్రభుత్వ చేతకానితనం కారణంగా ఉద్యోగ నియామకాల పేరుతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని కాంగ్రెస్ పార్టీ గీసుగొండ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. మండలంలోని కొమ్మాల వద్ద నర్సంపేట రోడ్డుపై నిరసన వ్యక్తం చేయడంతో కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ నియామకాలకు సంబంధించి జరిగిన పరీక్షల కంటే ముందుగానే పేపర్ లీకేజీల కుంభకోణం జరగడం శోచనీయమన్నారు.ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎంపీపీ భీమగాని సౌజన్య మాట్లాడుతూ అకాల వర్షాలతో జిల్లాలో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్వో తో కలిసి పంట చేనులను పరిశీలించారు. పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులతో అంచనా వేయించి ప్రతి రైతును ఆదుకోవాలని ఆమె కోరారు. జిల్లా నాయకులు మండల నాయకులు కొండేటి కొమరారెడ్డి చాడ కొమరారెడ్డి,సాయిలి ప్రభాకర్, దూల వెంకటేశ్వర్లు,కోఆప్షన్ మెంబర్ రహీం,నాగారపు స్వామి, వజ్ర. రాజు ఆరకట్ల. సాయి చెవుల నాయక్ వాంకుడోత్ రవి,రాజేందర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మద్యం అమ్మకాలు అరికట్టాలని ధర్నా

నవతెలంగాణ- కాటారం

కాటారం మద్యం షాపుల్లో అమ్మే కల్తీ మద్యం అమ్మకాలను అరికట్టాలని గారెపల్లికి చెందిన కొందరు వ్యక్తులు తెలంగాణ వైన్స్ ముందు ఆదివారం ధర్నాకు దిగారు. మద్యం వ్యాపారులు కల్తీ మద్యం అంటగడదు ప్రాణాలను తీస్తున్నారని ఆరోపించారు. మండల కేంద్రంలో ఉన్న మద్యం షాపుల్లో బ్రాండెడ్ కంపెనీలకు చెందిన మద్యాన్ని కల్తీ చేస్తూ లక్షల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ బ్రాండ్ షాప్ నిర్వహించే వ్యాపారులు స్తానికులను టార్గెట్ చేసుకొని కల్తీ మద్యాన్ని యథేచ్చాగా అమ్ముతున్న పట్టించుకునే వారే లేరని అన్నారు. దీనికి తోడు ఎమ్మార్పీ రేట్లకు విక్రయించకుండా అధిక రేట్లకు అమ్ముతున్నారని ఆరోపించారు. బెల్ట్ షాపులకు మద్య సరఫరా చేస్తు అదనపు బాదుడు బాదుతున్నారని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మద్యం షాపులను నడిపిస్తున్న ఓ మద్యం డాన్ కు సపోర్ట్‌గా లోకల్ మద్యం వ్యాపారులు అక్రమ మద్యం వ్యాపారం చేస్తూ కోట్లు గడిస్తున్నారని అన్నారు. బ్రాండెడ్ కంపెనీలు కేవలం బెల్ట్ షాపుల్లో దొరకడంతో వారు అదనంగా రూ.40 వసూలు చేస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకున్న సర్పంచ్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని మద్దెలపల్లి గ్రామంలో ఇటీవల అలుగునూరి ఆశాలు మృతిచెందింది. ఆదివారం బాధిత కుటుంబంకు గ్రామ సర్పంచ్ సునితసురేందర్ పరామర్శించి 25 కేజీల బియ్యం అందజేసి ఆదుకున్నారు.

డైరెక్టర్‌కు యాదవ సంఘం సన్మానం

నవ తెలంగాణ- కాటారం

కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం డైరెక్టర్‌గా ఎన్నికైన మహాముత్తారం మండలం వజినేపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మేండ వెంకటస్వామిని ఆదివారం ఆయన నివాసంలో యాదవ సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో కాటారం డివిజన్ అధ్యక్షులు ఆత్మకూరి స్వామి యాదవ్, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం కొమరయ్య, చిన్న మల్లయ్య యాదవ్, కొడాలి బాపు, నగేష్ యాదవ్, రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

మిత్రుడికి తోటిమిత్రుల ఆశీర్వచనాలు

నవతెలంగాణ - నడికూడ

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల చిన్ననాటి మిత్రుడు సిల్వర్ జూబ్లీ వేడుకలలో తోటిమిత్రులు పాల్గొని మిత్రుడిని ఆశీర్వదించారు. మిత్రులు. చౌటుపర్తి గ్రామానికి చెందిన బండి రజిత మధుకర్ 25వ పెళ్లి దినోత్సవం ఆదివారం నిర్వహించగా ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు బిసి సంఘ అధ్యక్షులు వరికెల కిషన్ రావు, సురావు బాపూరావు, తిప్పర్తి మైపాల్ రెడ్డి, తలగంప స్వామి, రావుల విజయ్ కుమార్, జింక జువ్వ మల్లయ్యయ, రవీందర్, బొజ్జం ప్రవీణ్, ఇట్టబోయిన రవీందర్, జగన్నాధుల లక్ష్మణ్, మంచోధుల రామనాథం, తదితరులు పాల్గొన్నారు.







ఏనుమాముల మార్కెట్‌ను సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ (ఏనుమాముల) వ్యవసాయ మార్కెట్‌ను ఆదివారం వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సందర్శించారు. జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రావిణ్య మొదటిసారి మార్కెట్‌కు వచ్చిన సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం (టీఎన్జీవోఎస్) వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జన్ను భాస్కర్ పూల బోకే అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిఎంటపి ప్రసాద్ రావు, గ్రేడ్ 2 కార్యదర్శి ఎండి బియాబాని, మిర్చి యార్డు పర్యవేక్షకులు నరసింహా నాయక్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణంలో ప్రాణాలకు రక్షణ హెల్మెట్ : ఎస్సై తోట మహేందర్

నవతెలంగాణ - చెన్నారావుపేట



వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణిస్తే ప్రమాద సమయంలో అది ప్రాణాలకు రక్షణగా ఉంటుందని ఎస్ఐ తోట మహేందర్ వాహనదారులు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రయాణికులకు ప్రమాదాలపైఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాయానికులకు ఉద్దేశించి మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకుండా నిర్లక్ష్యం వహిస్తూవాహనాలపై నడుపుతూఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణాలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరల పట్ల ప్రతిప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఇస్తారు, శివకుమార్ పాల్గొన్నారు.

వడగండ్ల వర్షానికి కూలిన పేదల ఇండ్లు

నవతెలంగాణ-మట్టేవాడ



వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ మండల్ మామునూర్ శివారు జక్క లోద్దిలో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న సుమారు రెండు వేయిల గుడిసెలు నెలమట్టమయి గుడిసె వాసులు చుట్టుకొక్కలు పుట్టకోక్కలయ్యారు. ఈ విషయం తెలిగానే సిపిఎం రంగశాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ హుటా హుటేనా గుడిసెలో నివసిస్తున్న ప్రజల దగ్గరికి వచ్చి మేమున్నాం అని ఎవరు ధైర్యం కోల్పోవద్దు అని భరోసాను ఇచ్చారు. గుడిసె వాసులందరికి తినడానికి అన్ని ఏర్పాట్లు చెయ్యాలని ఏరియా కమిటిని కోరారు. నిరుపేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పాలకులు మాత్రమే పేద వాడి గురించి అలోచించేల లేరన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజలు గుర్తుకొస్తారా..? అని ప్రశ్నించారు. రాత్రి అంత వానలో భయం భయంతో ప్రజలు గుడిసెలు కూలిపోయి ప్రజలంత వానలోనే ఉండిపోయారన్నారు. ఒక్కసారిగా అర్ధరాత్రి ఉరుములు మెరుపులతో భీభత్సమైన వర్షం కురవడంతో నిరుపేద ప్రజలకు ఏడుపు ఒక్కటే మిగిలింది అన్నారు. రోజంతా కష్టం చేసి నిత్య అవసర వస్తువులు కొనుక్కొని బ్రతుకుతుంటే నిన్న రాత్రి ఒక్కసారిగా ఆకస్మత్తుగా కురిసిన వాడగాండ్ల వర్షానికి గుడిసెల కవర్స్ కొట్టుకపోయి గుడిసెలో వున్న బీయం కూరగాయలు ఉప్పులు పప్పులు తడిసి ముద్దయిపోయాయినీ అన్నారు. రాత్రి ప్రజలంత వర్షంలో తడుస్తు అలానే ఉండిపోయారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పేద ప్రజల భాదలు అర్థం చేసుకొని ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇండ్లు కట్టుకోవడానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందించలాని ప్రభుత్వనికి కోరారు. ఈ కార్యక్రమం రంగశాయిపేట ఏరియా కమిటి సభ్యులు గణెపాక ఓదెలు, సందీప్, శాఖ కార్యదర్శులు కోటేశ్వర్ కలకోటి శ్యామ్, ఉపేందర్ శాగంటి ప్రభాకర్ విజయ్ కుమార్ రవి విజయ్ నాయక్ భరత్ బక్కిశివ నదియా ఓర్సు రేణుక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

నష్టపరిహారం అందేలా కృషి చేస్తా : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

అకాల వర్షంతో వడగండ్ల వానతో అతలాకుతలమైన అన్నదాతలు పంటలు నష్టపోయిన అన్నదాతలను ఆదుకుంటామని, అన్నదాతలు అధైర్య పడవద్దని ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నెక్కొండ మండలంలో గత రాత్రి కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పంటలను ఎమ్మెల్యే పరిశీలించారు. మండలంలోని అప్పలరావుపేట, సాయిరెడ్డి పల్లె, రెడ్లవాడ, నెక్కొండ శివారులోనే దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వడగండ్ల వానకు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా మొక్కజొన్న, మిర్చి, మామిడి, వరి పంటలు తీవ్రస్థాయిలో దెబ్బతినగా ఉదయం వ్యవసాయ సంబంధితాధికారులతో కలిసి పరిశీలిస్తు నష్టపోయిన పంట పంటల అంచనా వివరాలు తయారు చేయాలి అని తయారుచేసి నివేదికలు సమర్పించాలని వ్యవసాయ సంబంధిత అధికారులకు సూచించారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించి, చేతికందిన పంట అకాల వర్షం కారణంగా నష్టం వాటిల్లడంపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. నష్టపరిహారాన్ని అంచనా వేసి, బాధిత రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు సూరయ్య, సొసైటీ చైర్మన్ మారం రాము, రెడ్లవాడ సొసైటీ చైర్మన్ సంపత్ రావు, మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి, రమేష్ యాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, వ్యవసాయ అధికారి ఏ.నాగరాజు, ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

ప్రాథమికంగా 4424 ఎకరాలకు నష్టం

అకాల వర్షానికి నెక్కొండ మండలం వ్యాప్తంగా 4424 ఎకరాలకు ప్రాథమికంగా పంటలకు నష్టం వాటిల్లినట్లు అంచనాకు వచ్చినట్లు వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. రేపటి నుంచి పూర్తిస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతుల వారిగా పంటల నష్టాన్ని అంచనా వేస్తారని తెలిపారు. నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు చెప్పారు.

అకాల వడగండ్ల వర్షం

నవతెలంగాణ - చెన్నారావుపేట

వాతావరణ పీడన మార్పులతో మండల కేంద్రంలోని శనివారం సాయంత్రం అకాల వడగండ్ల వాన కురిసింది. దీంతో మిర్చి మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. చెన్నారావుపేట, ఖాదర్ పేట, జల్లి, ఎల్లాయిగూడెం, కోనాపురం, ఉప్పరపల్లి, లింగాపురం, అమీనాబాద్, బాబు నగర్ తండాలతో పాటు వివిధ గ్రామాల్లో చేతికి అందిన మిర్చి మొక్కజొన్న పంటలు పూర్తిగా నే లమట్టమయ్యాయి. ఆయా గ్రామాల్లో కల్లాలో ఆరబోసిన ఎండుమిర్చి వర్షం తడిసి ముద్దాయి లక్షల రూపాయల అప్పులు తెచ్చి పంటలకు పెట్టుబడి పెట్టుకోగా అకాల వర్షంతో రైతులు పంటలు తీవ్రంగా నష్ట పోయారు. సుమారు నాలుగు గంటల పాటు కురిసిన అకాల వర్షానికి పెద్దపెద్ద వృక్షాలు విరిగి నీలమట్టమయ్యాయి. రహదారులు మురికి కాలువలు పొంగిపొర్లడంతో 53, 61 శాతం అపార నష్టం వాటిల్లింది.

నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలి : కాంగ్రెస్

అకాలంగా కురిసిన వర్షం కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ కోరారు. నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మందయాకయ్య ఆధ్వర్యంలో పంటలను పరిశీలించారు. అనంతరం గోపాల్ మాట్లాడుతూ, చేతికి అందిన పంటలు వర్షం కారణంగా దెబ్బతిన్నాయని తడిసిన మిర్చి,మొక్కజొన్న పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు రైతులు నష్టపోయిన పంటలను సర్వే చేయించి ఎకరానికి 50వేల రూపాయలు చొప్పున నష్ట పరిహారం చెల్లించి అన్నదాతలను ఆదుకోవాలని అన్నారు.

మద్దతు ధర కొనుగోలు చేయాలి: రైతులు

నేల వాలిన మొక్కజొన్న తడిసి రంగు మారిన మిర్చి పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. మొక్కజొన్న పంటలు దెబ్బతినడంతో తీవ్ర పంట నష్టం జరిగిందని రైతులు వాపోయారు.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

నవతెలంగాణ - పర్వతగిరి

వరంగల్ జిల్లాలోని పలు గ్రామాల్లో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం గడ్డపార తండాలో దెబ్బతిన్న పలు పంటలను ఆదివారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి మొక్కజొన్న మామిడి, అరటి, బొప్పాయి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని దీంతో రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పంటలు దెబ్బతిన్న రైతులకు ఇప్పటివరకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం నష్టపరిహారం అందించలేదని విచారం వ్యక్తం చేశారు.జిల్లావ్యాప్తంగా సంబంధిత అధికారులతో ఆయా పంటల నష్టాలను అంచనా వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేలా చూడాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే రైతులు పడుతున్న అవస్థలను గుర్తించడం లేదని, గతంలో నష్టపోయిన రైతులకు ప్రస్తుతం నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే మండలంలో వందల ఎకరాల మొక్కజొన్న, మిర్చి,బొప్పాయి, పుచ్చ డ్రాగన్ ఫ్రూట్ తోటలు,మామిడి,నిమ్మ తదితర తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి ఎకరాకు అరవై వేల నష్ట పరిహారం చెల్లించాలి అని ఆయన డిమాండ్ చేశారు.ఆయన వెంట నాయకులు గంగాధర్ రావు, సురేందర్ రావు, రాంచందర్, పూర్ణ చందర్,పోగుల శంకర్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల నోట్లో మట్టిగొట్టిన వడగండ్ల వాన

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాలలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చేతికి వచ్చిన పంట పాడైపోతుంది. గాలులు అధికంగా వీయడం వలన చేను నేలకొరిగింది. ఆరు కాలం శ్రమించి సాగుచేసిన పూర్తిగా పంట చేతికి వచ్చేవరకు నమ్మకం లేకుండా పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. పంటను కోసి రోడ్లు కల్లాలలో ఆరబోసిన మొక్కజొన్న ధాన్యాన్ని వానల నుంచి కాపాడుకునేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. రైతులు అనేక ఒడిదుడుకులతో పోరాడుతుండగా అకాల వర్షాలు పంటలను దెబ్బతీస్తున్నాయి. చేతికి వచ్చిన పంట పాడైపోతుంది. పంటను కాపాడుకునేందుకు రైతులు తంటాలు పడుతున్నారు.ప్రధానంగా మొక్కజొన్న, మిరప వరి పంట,బొప్పాయి, పుచ్చ, డ్రాగన్ ఫ్రూట్ తోటలు,మామిడి,నిమ్మ తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.శనివారం రాత్రి కురిసిన వడగండ్ల వానతో పంటలు పూర్తిగా దెబ్బతిని చేతికి దక్కకుండా పోయాయి.రైతుల కోసం ప్రభుత్వ స్పందించి పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

వడగండ్ల వాన..విలయతాండవం..!

భారీగా పంట నష్టం - ఇండ్లు ధ్వంసం - నర్సంపేట డివిజన్‌లో 29,847 ఎకరాల మొక్కజొన్న, వరి పంట నష్టం - మిరప మరో 3వేల ఎకరాలు







నవతెలంగాణ-నర్సంపేట

వడగండ్ల వాన మరొక సారి భీవత్సం సృష్టించింది.. దొంగలా వచ్చి అర్ధరాత్రి వరకు ఉరుములు..మెరుపులు..పిడుగుపాటులతో భీకర శబ్దాలతో జనాన్ని భయోకంపితులను చేసింది.. తెల్లవారుజాము వరకు కంటిమీద కునుకు లేకుండా చేసింది.. రైతులు ఆరుగాలం చమటోడ్చి పండించిన పంటలు ఎక్కడిక్కడ ధ్వంసమైయ్యాయి..ప్రధానంగా ఎదిగి కంకి దశలో ఉన్న మొక్కజొన్న పంట నేలమట్టమైంది..మిరప తోటలు ధ్వంసమైయ్యాయి..కళ్లాల్లో ఆరబోసిన మిర్చి భలమైన గాలులకు తుడిచి కొట్టుకపోయింది..మరో కొద్ది రోజుల్లో దిగుబడులు వచ్చి ఫలితం చేతికి చిక్కుతుందని ఆశించిన రైతుకు నిరాశే ఎదురైయింది.. భారీ నష్టాన్ని మిగిల్చిందని రైతు కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు..ఈ నెల 18న సాయంత్రం నుంచి అర్ధరాత్రి దాకా కురిసిన వడగండ్ల వాన ఉగ్రరూపం దాల్చి నట్టెటా ముంచిందని రైతులు విలపించారు. కిందటేడాది జరిగిన భారీ నష్టం నుంచి కోల్కోక ముందే మరొక సారి నిండా ముంచిందని రైతులు వాపోతున్నారు.. ఉరుములు, మెరుపులతో పిడుగుపాటుల భీకర శబ్దాలతో అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు జనం భయకంపితులను చేసి కంటిమీద కునుకుల లేకుండా చేసింది. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దెబ్బతిన్న పంటలను సందర్శించారు. నష్టపోయిన రైతులను, ఇంటి పైకప్పు కొట్టుకపోయి నిరాశ్రయులైన వారిని ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. వ్యవసాయ అధికారుల బృందాలు పంటలను సందర్శించారు. నర్సంపేట డివిజన్‌లో వివిధ పంటలు 33 శాతం నష్టం వాటిల్లిందని పేర్కొంటూ 22,693 ఎకరాలలో మొక్కజొన్న, వరి పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయాధికారులు తమ ముందస్తు నష్టం అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. మరో 3 వేల ఎకరాలకు పైగా మిర్చి పంట దెబ్బతిన్నట్లు తెల్సుతుంది.. నష్టపోయిన తమను ఇక ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు సర్వత్రా కోరుతున్నారు.

విలయతాండవం సృష్టించిన వడగండ్ల వాన..

వడగండ్ల వాన ఈ యేడాది కూడా విలయతాండవం సృష్టించింది..డివిజన్‌లో దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం, నర్సంపేట మండలాలలో వడగండ్ల వర్షం భీకరంగా పడింది..రాత్రింతా రాళ్లదాడిని మరిపించేసింది..పంట చేనులల్లో, ఇంటి ముందట పడిన వడగండ్లు తెల్లవారు జాము వరకు కూడా కరిగిపోలేదు..పలువురి రేకులు ఇండ్లు కొట్టుకపోయాయి. మరికొందరివి ఇండ్ల రేకులు ధ్వంసమైయ్యాయి.. అనేక మంది నిరాశ్రులయ్యారు..మొక్కజొన్న పంట విరిగి నేలమట్టం కాగా కళ్లాల్లో ఆరబోసిన మిర్చి దిగుబడులు గాలులకు కొట్టుకపోయింది. తోటలలో కాయ రాలి రైతులకు నష్టాన్ని చవిచూపింది.. దుగ్గొండి మండలంలో మొక్కజొన్న 7600 ఎకరాలు, వరి పంట 680 ఎకరాలు, నెక్కొండలో 4424 ఎకరాల మొక్కజొన్న, చెన్నారావుపేటలో మొక్కజొన్న 5361 ఎకరాలు, వరి 630 ఎకరాలు, ఖానాపురంలో వరి 6వేల ఎకరాలు, 2400 ఎకరాలు మొక్కజొన్న పంట నష్టవాటిల్లగా నర్సంపేట మండలంలో 2907 ఎకరాలు 450 ఎకరాలు వరి పంట దెబ్బతిని 16,429 మంది రైతులు నష్టపోయినట్లు అధికారులు పేర్కొన్నారు.చెన్నారావుపేట, దుగ్గొండి, నర్సంపేట మండలాలలో 3వేల ఎకరాల మిర్చి పంట దెబ్బతిన్నట్లు తెల్సుతుంది. మిర్చి ధర ఆశజనకంగా ఉందని కొంతైనా కష్టాల్లో నుంచి గట్టెక్కుతామని ఎదురు చూస్తే మాయదారి వడగండ్ల వాన దొంగలా వచ్చి తుడిచి పెట్టుకపోయిందని రైతులు రోధిస్తూ విలపించడం కన్పించింది..

పేదల ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి వడగండ్ల వానకు కూలిన ఇండ్లను సందర్శించిన సీపీఐ(ఎం) నాయకులు)

వడగండ్ల వానకు ఇండ్లు కూలి నిరాశ్రయులైన పేదలకు ప్రభుత్వం రూ.5లక్షలు చెల్లించి ఆదుకోవాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని కాకతీయ నగర్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వేసిన గుడిసెలు వడగండ్ల వానకు కొట్టుపోయాయి. ఈ మేరకు సీపీఐ(ఎం) నాయకులు సందర్శించి నిరాశ్రయులైన పేదలను ఓదార్చారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రెండున్నర యేండ్లగా పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని శనివారం కురిసిన భారీ వడగండ్ల వానకు గుడిసెలు నేలమట్టమైయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఇండ్లు కూలి పలువురికి గాయాలైయ్యాయని, రాళ్లు పడడడం వల్ల చిన్నారుల ఏడుపులు కంటతడిపెట్టించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లోని వంట సామాగ్రి, ఇతర వస్తువులు ధ్వంసమైయ్యాయని నిరాశ్రయులైన పేదలను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.వెంటనే పేదల ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని, శాశ్వత ప్రాతిపదకన ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షలు చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, మండల అశోక్, పట్టణ నాయకులు ఎండీ.ఫరిదా, ఇప్ప సతీష్, వజ్జంతి విజయ, బిట్ల స్వప్న, సింగారపు బాబు, ఉదయగిరి నాగమణి, తాళ్లపెల్లి ప్రవళిక, జగన్నాధం, కార్తిక్, కలకోటి అనిల్, బీ.లక్ష్మీ, యాకలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తాం

వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలపై నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాల్ తెలిపారు. ఆదివారం డివిజన్‌లోని పలు ప్రాంతాలల్లో దెబ్బతిన్న పంటలను వ్యవసాయాధికారుల బృందాలు సందర్శించి నష్టాన్ని పరిశీలించారు. మండలంలోని గురిజాల గ్రామంలో సందర్శించి డీఏవో ఉషాదయాల్ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనా వేయడానికి వ్యవసాయాధికారులను బృందాలుగా పంపించామని తెలిపారు.

ప్రధానంగా మొక్కజొన్న, వరి పంటలతో పాటు మిర్చి తోటలు దెబ్బతిన్నట్లు పరిశీలించామన్నారు. ముందస్తు అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు.ఏడీఏ అవినాష్ వర్మ, ఏవో కృష్ణ కమార్, ఏఈవో అశోక్, సింధు, ఒడారి రమేష్, సర్పంచ్ గొడిశాల మమత సదానందం తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. అపార నష్టం

నేలమట్టమైన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే - పంట నష్ట పరిహారాన్ని అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు







నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలో శనివారం రాత్రి కురిసిన వడగళ్ల వర్షానికి మండల రైతులు బెంబేలెత్తిపోయారు. అన్నదాతలను అకాలవర్షం అతలాకుతలం చేసింది. మండలంలోని మంగళారపేట క్లస్టర్ పరిధిలో అకాల వర్షం వలన మొక్కజొన్న పంట నష్టం ఎక్కువగా వాటిల్లినట్లు తెలుస్తుంది. వడగళ్ల వర్ష తీవ్రతకు ఇళ్ల పైకప్పులు ఎగరిపోవడంతో పాటు విద్యుత్ స్తంభాలు, చెట్లు నెలకొరిగాయి.మండల వ్యాప్తంగా మొక్కజొన్న, వరి, మిరప, కూరగాయల పండించే రైతులపై వడగళ్ల వర్షం తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నలు వేడుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వడగళ్ల వాన తో నష్టపోయిన రైతు పంట పొలాలను ఆదివారం రోజు ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నష్టపరిహారాన్ని అంచనా వేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నష్టపోయిన రైతులకు ధైర్యం చెప్పి, ప్రభుత్వం నుండి నష్టపరిహారం రైతులకు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులు రంగంలోకి దిగి పంట నష్టం వాటిల్లిన గ్రామాలను పరిశీలించారు. మండల వ్యాప్తంగా మొక్కజొన్న 2400 ఎకరాలు, వరి 6000 ఎకరాలు, మిరప 150 ఎకరాలు, కూరగాయలు 36 ఎకరాలు నష్టపోయినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. అనంతరం వడగళ్ల వర్షంతో పంట నష్టపోయిన గ్రామాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా దయాల్, వ్యవసాయ సంచాలకులు అవినాష్ మండల వ్యవసాయ అధికారులు భోగ శ్రీనివాస్, సంతోష్, సంధ్యలతో కలిసి పర్యటించారు.

నాకున్న రెండు ఎకరాలలో మొక్కజొన్న వేసుకున్నాను సుమారు ఎకరాకు 30,000 అప్పు తెచ్చుకొని పెట్టుబడి పెట్టాను. పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షంతో మొత్తం రెండు ఎకరాల మొక్కజొన్న నీలమట్టమై చేతికి రాకుండా అయిపోయింది. ప్రభుత్వం మాపై దయవుంచి ఆదుకోవాలని వేడుకుంటున్నాను.

దెబ్బేట మల్లేష్ మంగళ వారి పేట.

నాకు మొత్తం మూడు ఎకరాలలో ఒక ఎకరం మొక్కజొన్న, ఎకరం మిర్చి,ఎకరం పచ్చ జోన్న వేశాను. సుమారు రెండులక్షల 50 వేలు అప్పు తెచ్చి మరి పెట్టుబడి పెట్టాను. వడగళ్ల వర్షంతో పంట మొత్తం నేలమట్టం అయింది. తెచ్చిన అప్పు ఎట్లాకట్టాలి. చివరికి చావే దిక్కు అయింది. ప్రభుత్వం పెద్ద మనసుతో మమ్మల్ని ఆదుకోవాలి.

వర్ష బీభత్సానికి నిరాశ్రయులైన కుటుంబాలకు అండగా... ఎమ్మెల్యే పెద్ది

మండల కేంద్రంలోని కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలో శనివారం రోజు రాత్రి కురిసిన అకాల వడగళ్ల వర్ష బీభత్సవానికి గ్రామంలో ఇండ్లు కూలిపోయిన కుటుంబాలు నిరాశ్రయులయ్యారని, వారికి గ్రామపంచాయతీ భవనములో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసినట్లు స్థానిక సర్పంచ్ భూసరమా అశోక్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వడగళ్ల వర్ష బీభత్సవానికి గ్రామపంచాయతీ పరిధిలో అనేక ఇండ్లు ధ్వంసం అయ్యి కుటుంబాలు రోడ్లమీద పడ్డాయని, నిరాశ్రయులైన వారిని చూసి చలించిపోయిన స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారికి గ్రామ పంచాయతీ ప్రభుత్వ భవనంలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి, అకాల వడగళ్ల వర్షం కారణంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఎమ్మెల్యే సొంత ఖర్చుతో భోజన సౌకర్యాలు కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరామ నరసయ్య, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, కుంచారపు వెంకట్ రెడ్డి, బొప్పిడి పూర్ణ, ఉప సర్పంచ్ వీరపాక స్వామి, వార్డ్ నెంబర్లు రాజు, కుమారు, రాము తదితరులు పాల్గొన్నారు

వడగళ్ల వర్షానికి కూలిపోయిన ఇండ్లను ప్రభుత్వం ఆదుకోవాలి

మండల కేంద్రంలో శనివారం రోజు రాత్రి కురిసిన అకాల వడగళ్ల వర్ష బీభత్సవానికి ఇండ్లు కూలిపోయి కుటుంబాలు నిరాశ్రయులుగా మారారు వారిని అన్ని విధాల ఆదుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖానాపురం గ్రామపంచాయతీ పరిధిలో అకాల వడగళ్ల వర్ష బీభత్సవానికి తూనం నాగరాజు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అన్నం ప్రకాష్ వారల ఇండ్ల పైకప్పు రేకులు కూలిపోయి, ధ్వంసం అయ్యాయని, కుటుంబ సభ్యులు ఇల్లు ధ్వంసం అవడంతో నిరాశ్రయులుగా మారారని వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. గతంలో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు పంట నష్టం ఇంతవరకు అందించలేదని గుర్తు చేశారు.

ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను, నిరాశ్రయులైన కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె.ముస్తాఫా, వార్డు సభ్యుడు కందుల సాంబయ్య తదితరులు ఉన్నారు.

తూర్పులో కడగండ్లు మిగిల్చిన వడగండ్ల వాన

గాలివానకు కూలిన ఇండ్లు, వడగండ్లకు పగిలిన రేకులు - నేల రాలిన పంట చేలు

క్షేత్రస్థాయిలో నష్ట ప్రాంతాల్లో పర్యటించి బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే నరేందర్

నవతెలంగాణ-మట్టెవాడ



ఉరుములు మెరుపులు లేకుండా శనివారం అర్ధరాత్రి ఒక్కసారిగా కురిసిన వర్షం వరంగల్ తూర్పు వాసులకు కడగండ్లను మిగిల్చింది. పలు లోతట్టు ప్రాంతాలు కురిసిన వర్షపు నీరుతో జలమయం అయ్యాయి. ఈదురు గాలుల దాటికి పెద్ద పెద్ద వడగండ్లు ఆకాశం నుండి నేలపై పడడంతో ఉరుసు,కరీమాబాద్, జక్కలొద్దీ, రంగసాయిపేట,రంగంపేట, బీరన్నకుంటలోని పలు రేకుల ఇల్లులు ధ్వంసం అయ్యాయి. పోస్ట్ ఆఫీస్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలో అగి ఉన్న వర్షపు నీరుపైన వర్షానికి రాలిన వడగండ్ల ఐసు ముక్కలు గంటల తరబడి నీటి పైన తెలియాడి ఉన్నాయంటే అంటే అర్ధరాత్రి కురిసిన వడగండ్ల బీభత్సం ఎంతస్థాయిలో ఉందో ఇట్టే ఊహించుకోవచ్చు. వర్ష బీభత్సానికి రంగసాయిపేట శివారు జక్కలొద్దీ, బెస్తం చెరువులలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న గుడిసె వాసుల చెట్టుకొకల పుట్టకొకలా పరిగెత్తి బిక్కుమంటు గడిపారు. గాలి వాన సష్టించిన బీభత్సానికి గుడిసెలు చెల్లాచెదురు అయ్యాయి. కిలా వరంగల్ మండలం శివారు ప్రాంతాలలోనీ రైతులు పొలాలలో యసంగి సాగు కోసం వేసుకున్న మొక్కజొన్న వరి చేలు వడగండ్ల దాటికి నేలపై వాలి రైతులు కోలుకొని విధంగా దెబ్బతీశాయి.

పడిపోయిన చెట్లు, విద్యుస్తంభాలు తొలగింపు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహానగరంలో కురిసిన భారీ వడగండ్ల వర్షం వల్ల పడిపోయిన చెట్లను విద్యుత్తు స్తంభాలను, రహదారులలో నీరు నిల్వ ఉండకుండా జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన తొలగింపు చర్యలు చేపట్టినట్లు నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ లోని రంగశాయిపేట్‌లో భారీ వడగళ్ల వానకు పడిపోయిన విద్యుత్ స్తంభాన్ని మేయర్ గుండు సుధారాణి క్షేత్రస్థాయిలో పరిశీలించి పడిపోయిన విద్యుత్ స్తంభం స్థానంలో తక్షణమే కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయించారు. సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జీడబ్ల్యూఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 1800 425 1980,టోల్ ఫ్రీ నెంబర్ 9701999645, 7997100300 మొబైల్ నంబర్లకులను వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులతో వెంటనే పరిష్కరించడం జరిగిందన్నారు. మహానగరంలోని కరీంబాద్, శంభునిపేట, శివనగర్, రంగశాయిపేట, జక్కలొద్దీ, ఓ సిటి ప్రాంతాలలో సుమారు 20 చెట్లు కూలి పోగా నగరవాసులకు ఇబ్బంది కలగకుండా వెంటనే డిఆర్ఎఫ్ సిబ్బందితోఆయా చెట్లను తొలగించారని అన్నారు.అదేవిధంగా రంగశాయిపేట, జక్కలుద్దిలలో పడిపోయిన విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. 63వ డివిజన్ అర్బన్ కుంటలో భారీ వడగండ్ల వానకు వినాయకుని షెడ్ రోడ్డుపై పడిపోగా డీఆర్ఎఫ్ సిబ్బందిచే తొలగించడం జరిగిందని తెలిపారు. అనంతరం ప్రధాన రహదారులలో వరద నీరు నిల్వ ఉండకుండా అసిస్టెంట్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక టీమ్ లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వరద నీరు ప్రధాన రోడ్లపై ఉండకుండా జేసిబిలు, శానిటేషన్ సిబ్బందిచే తొలగింపు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల బీభత్స నష్ట ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే

శనివారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పలు ప్రాంతాలను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఖిల వరంగల్ ఎమ్మార్వో ఫణీంద్ర రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులను పరామర్శించారు. వడగండ్లకు, గాలివానతో, చెట్లు విద్యుత్ స్తంభాలు కూలి ఇళ్లలు ధ్వంసమైన ప్రాంతాలైన కరీమాబాద్ శివనగర్లలో 36, 37 డివిజన్లోని బాధితులను పరామర్శించి ప్రస్తుత సాయంగా లక్ష రూపాయల వరకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ధ్వంసమైన ఇల్లుల స్థానంలో గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షల రూపాయలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. పంట నష్టపోయిన బాధితులకు పంట బీమా పథకం ద్వారా నష్టాన్ని పూడ్చే విధంగా చొరవ చూపుతానని రైతులకు భరోసా ఇచ్చారు. విద్యుత్ స్తంభాలు నేలమట్టం అవడంతో నిలిచి పోయిన విద్యుత్ సరఫరాను మంచినీటి పైపులైన్లను మరమ్మత్తు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయనతో పాటు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

వడగండ్ల వాన బాధితులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే నరేందర్

నవతెలంగాణ-వరంగల్

అకాల వడగండ్ల వాన బాధితులకు అండగా ఉంటానని వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు.వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 37,38వ డివిజన్లో ధ్వంసమైన ఇండ్లను,పంట పొలాలను ఆదివారం ద్విచక్ర వాహనంపై తిరుగుతూ బాధిత కుటుం బాలకు ధైర్యాన్నిస్తూ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ అకాల వడగండ్ల వర్షం ఎంతో నష్టం చేకూర్చిందని చాలా ఇండ్లు ధ్వంస మైయ్యాయని మొక్క జొన్న, కూరగాయలు, ఆకు కూరలు ఇతర పంటలు పూర్తిగా నేలమట్టమ య్యాయని వాటన్నింటినీ దగ్గరుండి పరిశీలించానని,తనకు సాధ్యమైనంత మేర ఆర్థిక సాయం అందించానని, పంట నష్టంతో పాటు ధ్వంసమైన ఇండ్లు ఏ మేరకు నష్టం జరిగిందో అంచనా వేసి నివేదిక ఇవ్వాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం నుండి రైతులకు నష్టపరి హారం వచ్చే విదంగా చూస్తామని, ఇండ్లు పూర్తిగా ధ్వంసమైన వారికి రూ. 3 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు బైరబోయిన ఉమదామోదర్ యాదవ్,భోగి సువర్ణ సురేష్, మాజీ కార్పొరేటర్ బిళ్ళ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ఓంకార్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ - రాయపర్తి

నీటి కుక్క దాడిలో మృతి చెందిన మత్స్యకారుడు గుండెబోయిన ఓంకార్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మేపా సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెవ్వు సతీష్ కోరారు. ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండలం అర్పణ పల్లి గ్రామానికి చెందిన ఓంకార్ కుటుంబ పోషణ కోసం సమీప వాగులో చేపల వేటకు వెళ్లగా నీటి కుక్క దాడి చేసిందని దాంతో తీవ్ర గాయాలపాలైన అతని హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. ప్రభుత్వం బాధిత మత్స్యకార కుటుంబాన్ని అందుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేపా మండల అధ్యక్షుడు సోడెపు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కనుకుట్ల సతీష్, ఉపాధ్యక్షుడు కొమ్ము ప్రభాకర్, బాషబోయిన కరుణాకర్, నాయకులు అశోక్, చెవ్వు యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ - రాయపర్తి

విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన ఘటన మండలంలోని పెర్కవేడు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు గ్రామానికి చెందిన తోటకూర సాయిలు పాడి గేదెలు పెంపకాన్ని చేపట్టి ఆర్థిక లబ్ధి పొందుతున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ప్రమాదవశాత్తు గేదె విద్యుదాఘాతంతో మృతి చెందింది అని తెలిపారు. గేదె విలువ సుమారు 60 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని వేడుకున్నాడు.

అకాల వర్షంతో రైతన్న ఆగమాగం

నవతెలంగాణ - రాయపర్తి

కాయకష్టం చేసి పండించిన పంట చేతికి అందే సమయానికి అకాల వర్షం రైతన్నలకు ఆగమాగం చేసింది. శనివారం రాత్రి ఈదురు గాలులతో వర్షం కురవడంతో మండలంలో 13 గ్రామాల్లో పంటలు దెబ్బ తిన్నాయి. స్థానిక తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ, వ్యవసాయ శాఖ అధికారి గుమ్మడి వీరభద్రం వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి పంట నష్టాన్ని పరిశీలించారు. మొక్కజొన్న 300 ఎకరాలు, మామిడి తోటలో 40 ఎకరాల్లో నష్టం జరిగిందని అంచనా వేసినట్లు తెలిపారు. ఒక్క రోజు వ్యవధిలో పంట నష్టం పూర్తి వివరాలను సర్వే చేసి తెలుసుకుంటామని వివరించారు.

రైతన్న ఆశలపై నీళ్లు చల్లిన అకాల వర్షం

నవతెలంగాణ-నెక్కొండ

అకాలంగా వచ్చిన వర్షం అన్నదాతలను ఆగమాగం చేసింది. ఆరుగాలం కష్టించి పంటలను సాగు చేస్తున్న రైతులకు అకాల వర్షం పిడుగుపాటుగా మారింది. ఈ వర్షంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. చేతికి వచ్చే దశలో ఉన్న పంటలు అకాల వర్షానికి పూర్తిగా దెబ్బతిన్నాయి. నెక్కొండ మండలంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షం అన్నదాతలకు కన్నీటి వ్యథనే మిగిల్చింది. భారీ ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంట నేల కూలింది. కంకి వేసిన మొక్కజొన్న పంట నేల కూలటంతో రైతులు కన్నీటి పర్యంతులవుతున్నారు. వందలాది ఎకరాల్లో మొక్కజొన్న పంట నేల కూలింది.మొక్కజొన్న కంకుల దశలో ఉన్న సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షానికి పంట మొత్తం నేలకు ఒరగడంతో రైతులు లబోదిబోమంటున్నారు.పలు గ్రామాలను ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్ సందర్శించి వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని పరిహారం వచ్చేలా చూస్తాను హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగరాజు పలు గ్రామాల సర్పంచులు రైతులు పాల్గొన్నారు

రాష్ట్రాన్ని పాలించే హక్కు కేసీఆర్‌కు లేదు

నవతెలంగాణ - పర్వతగిరి

రాష్ట్రాన్ని పాలించే హక్కు కేసీఆర్‌కు లేదు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కేసీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ చలగాటమాడుతున్నాడని అన్నారు. పేపర్ లీకేజీలతో విద్యార్థుల జీవితాలు ఆగమయ్యాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని పాలించే హక్కు ఈ కేసీఆర్ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ రావు, సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, గ్రామ పార్టీ రామచందర్, యూత్ ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, సురేందర్ రావు, సుధాకర్, కొల్లూరి స్వామి, బూత్ కమిటీ అధ్యక్షులు పోగల శంకర్, మణికంఠ, దేవేందర్, కళ్యాణ్, రవి వెంకన్న పాల్గొన్నారు.